ANDHRA JYOTI VIJAYAWADA. Regd, No. H 543

★★★

Telephone 4343

డబ్బుకోసమేనా మా చింత? మార్గదర్శి ఉన్నది మా చింత!
మార్గదర్శి
చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాదు • సికింద్రాబాదు • విజయవాడ • విశాఖపట్నం • గుంటూరు

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

121749

కనిపించుట లేదు
గిరిజిపాటి మిధాకర్ తండ్రి, వయస్సు 18 సం॥ దాటి వాయి, ఎత్తు 4'-11" మిక్కుకింద రన్న గాయం తెల్పిన తగిన బహుమతి. బాబూ. నీకొరకు ఇంట్లో అందరమూదిగుబాలతో వున్నాము. మీ అమ్మ ఆరోగ్యము బాగా లేదు. భయపడకుండా వెంటనే ఇంటికిరావలసినది.
మీ నాన్న : గురుప్రసాదరావు, రంచిశర్ల, కృష్ణాజిల్లా.

సంపుటి 12 :: సంచిక 6 | విజయవాడ, జులై 6, 1971 మంగళవారం | 6 పేజీలు :: 15 పైసలు

బంగ్లాదేశ్ సమస్యపై ప్రభుత్వానికి పూర్తి స్వేచ్ఛ

ఎట్టి ఒత్తిడి తీసుకురాకూడదని కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సభలో నిర్ణయం

ఆర్థిక కారణాలతో యుద్ధాలు చేయరాదని ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, జులై 5 —

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించాలని, లేదా బంగ్లాదేశ్‌ని విముక్తి చేయడానికి సైనిక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని పత్తిడిచేయరాదని కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో హెచ్చుమంది సభ్యులు అభిప్రాయం ప్రకటించినట్టు తెలుస్తున్నది.

కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ ప్రత్యేక సమావేశం నేడు జరిగింది. భావి విధానం నిర్ధారణాన్ని ప్రభుత్వానికి విడిచిపెట్టాలని సభ్యులు ఏకాభిప్రాయానికి వచ్చారు.

ఎప్పుడు బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించాలి అనే విషయం ప్రభుత్వానికి విడిచిపెట్టారు.

బంగ్లాదేశ్ పోరాటాన్ని ఆ దేశప్రజలు ముఖ్యంగా కొనసాగించవలసివుంటుందని, అయితే బంగ్లాదేశ్ ఉద్యమం వల్ల ప్రమాదకరమైన మతాల సమీకరణకు ఇండియా తాయత్తం కృషి చేయాలని సభ్యులు సూచించారు.

90 నిముషాలు పేపు జరిగిన ఈ సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అధ్యక్షత వహించారు.

ప్రధాని ప్రసంగిస్తూ బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించడం గురించి ఒక నిర్ణయం గైకొనడానికి పత్తిడి తీసుకురాకూడదని, ప్రభుత్వం అందుకు తగిన సమయంఅవసరమని అభిప్రాయ పడినట్టు తెలిసింది. ఇట్టి చర్య సమంజసం కాదని అన్నారు.

యుద్ధాన్ని గురించి ప్రధాని ప్రస్తావించి, ఈ సమస్యపై పాకిస్తాన్‌తో సంప్రదింపులకు దిగాలనే వారి వాదనను ఖండించారు. ఆర్థిక కారణాలతో యుద్ధాలు చేయడం జరగదని. యుద్ధం గురించి అంత తేలికగా నిర్ణయం గైకొనరాదని ప్రధాని అన్నారు. బంగ్లాదేశ్ శరణార్థులపై వ్యయం దృష్ట్యా యుద్ధం చేయాలని కోరడం సమంజసం కాదని అన్నారు.

పాకిస్తాన్‌కు రష్యా, ఆయుధాలు

ఇటీవల రష్యా పాకిస్తాన్‌కు ఆయుధాలను పంపుచేసినట్టు ప్రభుత్వానికి సమాచారం అందలేదని ప్రధాని అన్నారు.

ఈ విషయం గురించి శ్రీ సత్యపాల్ కపూర్ ప్రస్తావించారు.

శ్రీ కాన్రాడ్ ఒరన్ మాట్లాడుతూ, బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించడమంటే యుద్ధమని, అపుడు మరింత హెచ్చుగా శరణార్థులు రాగలరని, మతపరంగాకూడా పరిస్థితి ఏర్పడగలదని అన్నారు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రాజ్ బహదూర్ మాట్లాడుతూ, బంగ్లాదేశ్ సమస్యపై జనసంఘంతో కొత్త కాంగ్రెసుకు తీవ్రమైన సంఘర్షణ రాగలదని, అందుకు పార్టీ సిద్ధపడాలని అన్నారు.

శ్రీ పి. ఎం. ఫొటోగ్రాఫి మాట్లాడుతూ బంగ్లాదేశ్ సమస్యదృష్ట్యా ఉత్పత్తిని, వంటనీని, బాడకానికి సంబంధించిన ఏర్పాటును పునర్వ్యవస్థీకరించాలని కోరారు.

కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో వ్యక్తమయిన అభిప్రాయాలకు, పార్టీ సర్వసభ్య సమావేశంలో వెల్లడయిన భావాలకు పెద్ద వ్యత్యాసం వుంది.

శ్రీమతి మాబుల్ బెనర్జీ మాట్లాడుతూ తాను సరిహద్దు ప్రాంతంలో పర్యటించానని, అవామీలీగ్ నాయకులతో సంప్రతింపులు జరిపానని, ఇండియా దౌత్యాన్ని వాడుకోరదలచలేదని, వాస్తవ పాకిస్తాన్ దాడి లాగానే ఇండియా దాడినికూడా పరిగణించగలరని అన్నారు.

మద్రాసు, జులై 5— తమిళనాడు గవర్నర్ సత్యమణి శ్రీమతి మదులెస్ షా తన భర్త అరుణాచలంలో తమిళం నేర్చుకొనడానికి విశ్వయించుకొన్నారు.

బంగ్లాదేశ్ శరణార్థుల సమస్య పరిశీలనకు భారత ఉపఖండంలో పర్యటించిన బ్రిటిష్ పార్లమెంటరీ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ అర్థర్ బాట్స్లీ (ఎడమనుంచి రెండవవారు) న్యూఢిల్లీలో కేంద్ర పునరావాసశాఖ మంత్రి శ్రీ ఆర్ కె ఖాదిల్కార్‌ను కలుసుకున్నప్పటి చిత్రం

ఇండొనీసియా జనరల్ ఎన్నికలు

సుహార్తో ప్రభుత్వానికి ఘన విజయం

జకర్తా, జులై 5— ఇండొనీసియన్ జనరల్ ఎన్నికలలో సుహార్తో ప్రభుత్వం ప్రజలనుంచి విశ్వాస ప్రకటన పొందింది. ప్రభుత్వం సహకారంతో పోటీచేసిన "ఎక్ చెర్ గోల్కార్"కు మొత్తానికి 60 వంతుల ఓట్లు లభించాయి.

సెంట్రల్ జావాలో గోల్కార్‌కు మొత్తానికి 50.52 వంతుల ఓట్లు వచ్చినట్టు అధికారిక వార్తా సంస్థ నేడు వెల్లడించింది.

గోల్కార్ వృత్తిప్రాతిపదికపై ఏర్పడిన పెక్కు సంఘాల సమాఖ్యగా వుంది. దీనితో భాగస్వాములుగా వున్న వంతూం మొత్తం సభ్యత్వం 280 లక్షలు.

లోకం తీరు

"హెడ్ గారూ! మీరు థోడ్డు మధ్యన నిల్చుంటారు, పిటీ బస్సు అంటే భయం లేదా?"

"భయంలేనికీ? ఆ స్పీడుకి అది కంటికి కనుపించదుగా!"

సమితిలో బంగ్లాదేశ్ సమస్య ప్రస్తావన

లోకసభలో విదేశాంగ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, జులై 5 — బంగ్లాదేశ్ సమస్య సమితిలో లేవనెత్తకపోతే అంతర్జాతీయంగా పెద్ద ప్రయోజనం చేకూరదని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు లోకసభలో వివరించారు.

ఈ సమస్యను సమితిలో ప్రస్తావించడానికి వివిధ దేశాల తోడ్పాటు అవసరమని అందుచేత వివిధ దేశాలతో ఇండియా సంప్రదింపులు జరుపుతున్నదని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

కృష్ణగిరినుంచి లోకసభకు శ్రీ సుబ్రహ్మణ్యం ఎన్నిక

కొత్త కాంగ్రెసు సభ్యుడు శ్రీ తీరగిరి గౌండర్ రాజీనామా

న్యూఢిల్లీ, జులై 5— తమిళనాడులోని కృష్ణగిరి నియోజకవర్గంనుంచి లోకసభకు ఎన్నికైన కొత్తకాంగ్రెసు సభ్యుడు శ్రీ టి. ఎస్. తీర్థగిరి గౌండర్ జులై రెండవతేదీ నుంచి తన సభ్యత్వానికి రాజీనామా చేశారు.

ఈ విషయాన్ని నేడు స్పీకర్ శ్రీ టి. ఎస్. థిలాన్ ప్రకటించారు.

వాణిజ్య మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం లోకసభకు ఎన్నిక కావడానికి వీలుగా శ్రీ గౌండర్ తన రాజీనామా చేసినట్టు తెలిపినట్టు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రస్తుతం పార్లమెంట్ ఉభయ సభలలోనూ సభ్యుడుగా లేరు.

ఫ్రాన్స్‌చే అణ్వస్త్ర పాటవ పరీక్ష

పారిస్, జులై 5— దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో ఫ్రాన్స్ తన్నిన తొమ్మిదవ అణ్వస్త్రాన్ని ప్రేల్చినట్టు ఫ్రెంచి రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

1971 అణ్వస్త్ర పాటవ పరీక్షల కార్యక్రమంలో ఇది రెండవది.

భారతీయ కాలమానం ప్రకారం నిన్న తెల్లవారుజామున 3 గంటలకు ముదుర్ శబ్దం ఈ ప్రయోగం జరిపినట్టు.

పశ్చిమ పసిఫిక్ దక్షిణ దిశగా నగరాలనుంచి ఉత్తరానికి పయనించి శీఘ్రంగా వస్తువులు రవాణా చేయడానికి ప్రత్యేక ఎత్తు రాట్నం అమరు పనచేస్తున్నట్టు పాల్వాట్ వార్తా.

పి. ఎస్. పి., ఎస్. ఎస్. పి. విలీనానికి వ్యతిరేకులు

పార్టీ జాతీయ మహాసభ నాటికి వైఖరిని మార్చుకొనగలరని శ్రీ గోరే వివరణ

పాట్నా, జులై 5—

ప్రజాసోషలిస్టుపార్టీ, సంయుక్త సోషలిస్టుపార్టీ విలీనానికి వ్యతిరేకిస్తున్న తమ పార్టీలోని కొన్ని వర్గాలవారు పార్టీ జాతీయ మహాసభ జరిగేనాటికి తమ వైఖరిని మార్చుకొనగలరనే ఆశాభావాన్ని పి. ఎస్. పి. చైర్మన్ శ్రీ ఎన్. జి గోరే నేడు వ్యక్తపరచారు

బీహార్‌లో అధికార ప్రగతి విధాయక్ దళ్ నుంచి వైదొలగడానికి తమ పార్టీ పి. ఎస్. పి. లో వచ్చిన విభేదాలను పరిష్కరించి, బీహార్‌కు విచారించడానికి శ్రీ గోరే త్రివేణి చేసుకొనాలనే పార్టీ ఆదేశాన్ని ఉల్లంఘించిన వారు పార్టీనుంచి వెళ్ళిపోవలసి శ్రీ గోరే అన్నారు.

12 మంది పి. ఎస్. పి. శాసనసభ్యులు ప్రగతి విధాయక్ దళ్‌ను సమర్థిస్తున్నారు.

బీహార్ ఎందరు ఐక్యటికిరాగలరని విశ్వాసం గా, పరిస్థితి మెరుగవుతున్నదని, హెచ్చు మంది ఐక్యటికిరావచ్చునని ఆయనఅన్నారు. కొమ్మిది మంది శాసనసభ్యులు జాతీయ దళ్ నుంచి బయటి రావలసిన ప్రకటించారు. బీహార్ ఇద్దరు తిరిగి తమ వైఖరిని మార్చుకొని దళ్ నుంచి బయటికి రావడానికి నమ్మతిందారు ఆయన అన్నారు.

కేరళ కాంగ్రెస్ వైఖరిని గురించి జాతీయ కార్యవర్గం పరిశీలించగలదని, కేరళకు ప్రత్యేకత వుందని శ్రీ గోరే అన్నారు.

రెండు పార్టీల విలీనీకరణ విషయంలో కార్యకర్తలలో విభేదాలు లేవని. శాసన సభ్యులలోనే ప్రతిపాదన వుందని శ్రీ గోరే అన్నారు.

బి. ఎస్. పి రిపబ్లికన్ పార్టీలు కూడా సోషలిస్టు పార్టీలో చేరవచ్చునని అన్నారు. ఎస్ ఎస్. పి. విధానాలను విస్మరించితే తిరిగి ఎస్. ఎస్. పి. ఏర్పడగలదని శ్రీ రాజ్‌నారాయణ్ చేసిన ప్రకటన గురించి ప్రశ్నించగా, శ్రీ రాజ్‌నారాయణ్ మొత్తం సంయుక్త సోషలిస్టు పార్టీకి ప్రతినిధి కాదని శ్రీ గోరే అన్నారు.

రెండు పార్టీలు విలీనం కావాలనే తీర్మానాన్ని ఆమోదించిన కార్యవర్గ సమావేశంలో శ్రీ రాజ్‌నారాయణ్ కూడా పాల్గొన్నారని ఎస్. ఎస్. పి. చైర్మన్ శ్రీ కర్పూరీఠాకూర్ అన్నారు. శ్రీ ఠాకూర్ కూడా ప్రతిపక్ష నాయకుడు.

పిఠాపురం మంచినీటి సప్లయి పథకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, జులై 5— తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో 22 లక్షల 98 వేల రూపాయల అప్పుతో ఏర్పడనున్న మంచి నీటి సప్లయి పథకానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శంకుస్థాపన చేస్తారు.

పిఠాపురం తూర్పు గోదావరి జిల్లాలో తాలూకా ప్రధాన కేంద్రం. మూడవశ్రేణి మున్సిపాలిటీ. 1961 లెక్కల ప్రకారం వీరి జనాభా 27 918. 1971 జనాభాలెక్కల ప్రకారం 31 388

ఇంత పెద్ద ఎత్తులో ప్రజలు మంచి నీటికి చెరువు మీదనే ఆధారపడుతున్నారు. ఈ చెరువులో 15 నుంచి 40 అడుగుల లోతువున్నాయి.

పథకంవల్ల సప్లయికాబోయే నీటికి కుమారపురం గ్రామం వద్ద అక్కడి గొట్టపు బావుల నుంచి సమృద్ధిగా నీరు లభిస్తున్నది.

ఎనిమిది అంగుళాల వ్యాసం గల ఆరు గొట్టపు బావులను ఈ పథకం నిమిత్తం కుమారపురంలో నిర్మించాలని ప్రతిపాదన. కోజాను ఆరు లక్షల గాలన్ల వంతున అయిదు గొట్టపు బావుల నీటిని సప్లయి చేస్తాయి. అక్కడి నుంచి పిఠాపురానికి నీటిని గొట్టాల ద్వారా తీసుకొనివచ్చి ట్యాంకులో నింపి చేస్తారు. రెండు ప్రత్యేక పొడవు 16 అంగుళాల చుట్టుకొలత గల ఇనుప గొట్టాల ద్వారా కుమారపురం నుంచి సప్లయి అవుతుంది.

పథకం ఏర్పాటుకు ఎకరానికి 88 లక్షల 2 వేలు అప్పు అవుతుందని అంచనా.

వరదల అదుపు చర్యలలో ప్రభుత్వం పూర్తి వైఫల్యం

లోకసభలో పలువురు సభ్యుల నిశిత విమర్శ: సమగ్ర పథకం రూపొందించాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 5—

వరదల వల్ల వాటిల్లుతున్న నష్టాల పట్ల నేడు లోకసభలో పలువురు సభ్యులు ఆందోళన ప్రకటించారు. ప్రతి ఏడాది వాటిల్లే ఈ విపత్తును నిరోధించడానికి తగు చర్యలు గైకొనడం దుకు ప్రభుత్వాన్ని విమర్శించారు.

కేరళ, ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో వరద పరిస్థితిపై సావధాన తీర్మానంగా, తర్వాత పాలైన సభ్యులు విమర్శించారు.

పంటలను ధ్వంసం చేస్తూ, లక్షలాది ప్రజలకు ఇక్కట్లు తెచ్చిపెడుతున్న ఈ నదులను అదుపులోకి తీసుకొని రావడానికి సమగ్ర పథకాన్ని తయారు చేయాలని సభ్యులు సూచించారు.

మూడు రాష్ట్రాలలో వరద పరిస్థితికి సంబంధించిన వివరాలను ఇరిగేషన్ మంత్రి డాక్టరు కె ఎల్. రావు తెలియజేశారు.

వరద పరిస్థితిని ఎప్పుడు జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్లు చెప్పారు

ప్రస్తుత అందనాల ప్రకారం వరదల వల్ల నూరు కోట్ల రూపాయల నష్టం వాటిల్లినట్టు అందనా అని మంత్రి చెప్పారు.

మాస్కో, జులై 5 — సోవియెట్ యూనియన్ ఉత్ప్రేరకం ఉపరితలంపైకి పంపించిన స్వయం చలిత శకటం విన్న ఎనిమిది చంద్ర దివసాలు పూర్తి చేసుకొన్నట్టు టాస్ ప్రకటించింది

ఎనిమిది వత్రాలుగల ఈ చంద్ర శకటం సంతృప్తికరంగా పనిచేస్తున్నట్టు పరీక్షల వల్ల తెలిసింది.

నాగభూమి పరిస్థితి

న్యూఢిల్లీ, జులై 5— అజ్ఞాత నాగ వాదులతో తిరిగి తర్వలు ప్రారంభించే అవకాశాలు లేవని నేడు లోకసభలో విదేశ వ్యవహారాల ఉప మంత్రి శ్రీ సురేంద్రపాల్ సింగ్ వ్యక్తంచేశారు.

తూర్పు సరిహద్దులో ప్రమాదకర పరిస్థితి దృష్ట్యా నాగాల్యాండ్ సమస్యపై శాంతి ఒప్పందాన్ని ఉదుర్చుకొనడానికి అజ్ఞాత నాగజాతి నాయకులతో ప్రభుత్వం తిరిగి తర్వలు ప్రారంభించడమన్నదా అని శ్రీ ఎస్. ఇ. హోరో ప్రశ్నించారు.

ఉపమంత్రి శ్రీ సింగ్ బదులు చెబుతూ, నాగాల్యాండ్ విషయమై 1960 లోనే ఒప్పందం కుదిరిందని, మొత్తం మీద పరిస్థితి మామూలుగా అదుపులో వుందని. అజ్ఞాత నాగజాతి నాయకులతో ఇండియా ప్రభుత్వం తర్వలు పునఃప్రారంభించే అవసరం వున్నట్టుగా తాను భావించడం లేదని స్పష్టంచేశారు.

దౌత్యోద్యోగుల మార్పిడి

ఇండియా, పాక్, బంగ్లాదేశ్ ప్రతినిధుల సమావేశం

సీస్ రాయబారి సమక్షంలో త్వరలో జరగవచ్చునని లోకసభలో ఉపమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జులై 5—

ఇండియాలోని స్విస్ రాయబారి సమక్షంలో కలకత్తాలోని మాజీ పాకిస్తాన్ డిప్యూటీ హైకమిషనర్ మెహిదీ మసూద్, కలకత్తాలోని బంగ్లాదేశ్ ప్రతినిధి హుస్సేన్ అలీ, భారత ప్రభుత్వ ప్రతినిధి త్వరలో సమావేశంకాగలరు

ఈ విషయం లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో విదేశాంగ శాఖ ఉప మంత్రి శ్రీ సురేంద్రపాల్ సింగ్ నేడు వెల్లడించారు.

ఒకప్పుడు పాకిస్తాన్ డిప్యూటీ హైకమిషన్ (కలకత్తా) లో ఉద్యోగంగా వుండి, ప్రస్తుతం బంగ్లాదేశ్ ప్రభుత్వం పక్షం వహించేలా మారిన వారిని స్విస్ రాయబారి బర్కాక్ మరినే కలుసుకొని ప్రశ్నిస్తారు

కలకత్తాలోని పాకిస్తాన్ దౌత్య సిబ్బంది. ఢాకాలోని ఇండియా దౌత్య సిబ్బంది మార్పిడికి త్వరలో ఏర్పాట్లు పూర్తికాగలవని తాము ఆశిస్తున్నామని ఉపమంత్రి అన్నారు.

శ్రీ ఎం. సత్యనారాయణ అడిగిన ప్రశ్నకు శ్రీ సురేంద్రపాల్‌సింగ్ జవాబు చెబుతూ విదేశాన్ని ఒప్పందం, అంతర్జాతీయ సంప్రదాయాలకు విరుద్ధంగా పాకిస్తాన్ ప్రభుత్వం విధించిన ఆంక్షలవలన ఢాకాలోని మాజీ భారత హైకమిషనర్ శ్రీ సేన్‌గుప్త ఆయన సిబ్బంది అనేక ఇబ్బందులను గురవుచున్నారని ఉపమంత్రి తెలిపారు.

విశ్వాసపర పనుల కొనుగోలుకు ఢాకాలోని భారత దౌత్య సిబ్బందికి డిప్యూటీ హైకమిషనర

1971 జులై 6 మంగళవారం
శ్రీ విరోధికృతు నామ సంవత్సర ఆషాఢ శుద్ధ త్రయోదశి
త్రయోదశి పా॥ 6–10 జ్యేష్ఠ: రా॥ 10–49
వర్జ్యం: ఉ॥ 7–07 నుంచి 8–45 వరకు

1971 జులై 7 బుధవారం
శ్రీ విరోధికృతునామ సంవత్సర ఆషాఢ శుద్ధ చతుర్దశి
చతుర్దశి పా॥ 5–24 మూల రా॥ 12–37
వర్జ్యం: ఉ॥ 8–45 నుంచి 10–20 వరకు
.. రా॥ 11–02 .. 12–37 ..

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

కేరళ పి.ఎస్.పి. నిర్ణయం

కేరళ పి. ఎస్. పి. పై ఖరివల్ల ఎస్. ఎస్. పి. పి. ఎస్. పి. ల విలీనీకరణ ప్రతిపాదనకు అదిలోనే హంసపాదు ఏర్పడనున్నదా? కేరళలో పి. ఎస్. పి. మరొకసారి రెండుగా చీలబోతున్నదా?

మొన్న త్రివేంద్రంలో కేరళ ప్రజాసోషలిస్టు పార్టీ చేసిన తీర్మానాన్ని చూచిన తరువాత ఈ అనుమానాలు కలగడం సహజం.

యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాలలోవున్న ఎస్. ఎస్. పి. ప్రతినిధులుకాని, పి. ఎస్. పి. ప్రతినిధులుకాని వాటినుంచి పైదొలగాలన్నది ఈ రెండు పార్టీల విలీనీకరణ ఒప్పందంలోని ముఖ్యాంశం. విభిన్నమైన ఆశయాలుగల వివిధ రాజకీయ పక్షాలతోకూడిన మిశ్రమ మంత్రి వర్గాలలో చేరడంవల్ల తమ "ఇమేజ్" దెబ్బతింటున్నదని ఈ రెండుపార్టీలు ఏకాభిప్రాయానికి వచ్చినందునే అవి అలాంటి తీర్మానానికి రావడం జరిగింది. ఆ మేరకు యునైటెడ్ ఫ్రంట్ మంత్రివర్గాలలో వున్న తమ పార్టీల ప్రతినిధులు వాటినుంచి పైదొలగాలని కూడా ఈ రెండు పార్టీలు ఆదేశించాయి.

కాగా, తాము కేరళ మంత్రివర్గంలోనే కొనసాగాలని మొన్న కేరళ పి. ఎస్. పి. నిర్ణయించడం పార్టీ అధిష్ఠానవర్గం నిర్ణయాన్ని త్రోసిపుచ్చడమే కాగలదు.

కాంగ్రెసుతోపాటు కేరళలోని పార్టీలకు ఇలాంటిది కొత్తకాదు. లోగడ ఎస్.ఎస్. పి., పి.ఎస్ పి. కాంగ్రెసుపార్టీల ప్రతినిధులు కేరళ మంత్రివర్గాలలో కొనసాగడంపైనో, మరొక సమస్యపైనో తమ పార్టీల అధిష్ఠానవర్గాలను ధిక్కరించడం జరిగింది. ఆ ధిక్కరణ కొన్ని సందర్భాలలో ఆ యా పార్టీలలో చీలికలకు కూడా దారితీయడం జరిగింది. కేరళ సోషలిస్టు పార్టీ, కేరళ కాంగ్రెసు, ఇండియన్ సోషలిస్టు పార్టీ మొదలైనవి అలాంటి చీలికల ఫలితంగా ఏర్పడినట్టివే.

తమ స్థానిక సమస్యలను తమ అధిష్ఠానవర్గాలు సక్రమంగా అర్థంచేసుకొనకపోవడంవల్లనే తాము వాటి ఆదేశాలకు భిన్నంగా వ్యవహరించక తప్పడంలేదని ఆయా సందర్భాలలో ఆయా పార్టీల కేరళ శాఖలు సంజాయిషీ చెప్పవచ్చు: తాము కేవలం స్థానిక ప్రయోజనాల దృష్ట్యానే అధిష్ఠానవర్గం సలహాను త్రోసిపుచ్చినట్టు కూడా అవి సమాధానం చెప్పవచ్చు.

ఏమైనా, ఇలాంటి పరిస్థితి సాధారణంగా కేరళ విషయంలోనే ఏర్పడుతున్నది. ఇదే పరిస్థితిలో వున్న బీహార్ పి. ఎస్. పి. అక్కడి మిశ్రమ ప్రభుత్వానికి తమ తోడ్పాటును ఉపసంహరించుకొనడంలో తమ పార్టీ అధిష్ఠానవర్గం ఆదేశాన్ని పాటించబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి.

కేరళ శాఖ విషయంలో పి. ఎస్ పి. అధిష్ఠానవర్గమైనా కఠినంగా వ్యవహరించిందని, "తాను పట్టిన కుందేటికి మూడే కాళ్ళు" అన్న ధోరణిలో వ్యవహరించిందని చెప్పడానికి వీలు లేదు. క్రమశిక్షణ దృష్ట్యా, ఇప్పుడు తమ ఆదేశాన్ని పాటించి, కేరళ పి. ఎస్. పి. ఆ రాష్ట్ర మంత్రివర్గంనుంచి పైదొలగాలని, రెండు పార్టీల విలీనమైన తరువాత ఏర్పడే సమష్టి సోషలిస్టుపార్టీ తిరిగి అచ్యుతమీనన్ మంత్రివర్గాన్ని సమర్థించడానికి తన కేరళశాఖకు అనుమతి ఇవ్వవచ్చునని పి.ఎస్.పి. అధిష్ఠానవర్గం తరపున కేరళ వచ్చిన శ్రీ పీటర్ ఆల్వారిస్ చెప్పినట్టు తెలుస్తున్నది. ఇది సమంజసమైన సూచనగానే కనిపిస్తున్నది. కేరళ పి ఎస్ పి. ఈ సలహాను పాటించివుంటే బాగుండేది.

ఇది కేరళ పి. ఎస్. పి. కి సంబంధించిన సమస్య మాత్రమే కాదు. ఇందులో మన రాజకీయపక్షాల క్రమశిక్షణ సమస్య కూడా యిమిడివుంది. క్రమశిక్షణారాహిత్యం అనేది నేడు మన దేశంలోని రాజకీయ పక్షాలను పట్టి పీడిస్తున్న తీవ్రరుగ్మత. అధిష్ఠానవర్గం సలహాలను స్థానిక శాఖలు పాటించకపోవడం, స్థానిక శాఖల అభీష్టాన్ని అధిష్ఠానవర్గం మన్నించకపోవడం ఫలితంగా పార్టీలలో చీలికలు, క్రమశిక్షణరాహిత్యం తరచుగా ఏర్పడుతున్నాయి. ఒకసారి మంత్రిపదవిలోకి వెళ్ళిన తరువాత పార్టీ ఆదేశాన్ని ధిక్కరించిఅయినా దాన్ని నిలుపుకోవాలనే తాపత్రయం మన రాజకీయవాదులలో కానవస్తున్నది పదవి కోసం పార్టీని, పార్టీ ఆశయాలను, దాని క్రమశిక్షణను ఉల్లంఘించడానికి రాజకీయవాదులు వెనుదీయడం లేదు.

కేరళ పి ఎస్ పి. నిర్ణయానికి కారణాలు ఇవి కాకపోవచ్చు. ఏమైనప్పటికి, దాని నిర్ణయంవల్ల సుదీర్ఘమైన చర్చల తరువాత జరగబోతున్న పి. ఎస్. పి; ఎస్.ఎస్.పి. ల విలీనానికి విఘాతం కలగవచ్చు అది కలగకుండా చూడడమే పి. ఎస్. పి నాయకుల రాజనీతిజ్ఞతకు గీటురాయి.

తమిళనాడు పంచాయతీల చట్టంలోని లోపాలను తొలగించడానికి ఉద్దేశించిన సమగ్రమైన బిల్లును త్వరలో ప్రవేశపెట్టనున్నట్టు మంత్రి శ్రీ నెడుంజెళియన్ తెలియజేశాడు.

అమెరికా అనుసరిస్తున్న రెండు నాల్కల వైఖరి

అవామీలీగ్ నిశిత విమర్శ

ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నట్టు పాకిస్తాన్ రేడియో వెల్లడి

ముజిబ్‌నగర్, జులై 5—

పాకిస్తాన్‌కు ఆయుధాలను యిస్తూ, ఇండియాలోని శరణార్థులకు ఆర్థిక సహాయం గురించి హామీనిస్తూ అమెరికా "రెండు నాల్కల" విధానాన్ని అనుసరిస్తున్నట్టు బంగ్లాదేశ్ అవామీలీగ్ విన్న విమర్శించింది.

అవామీలీగ్ వారపత్రిక "జై బంగ్లా"లో ఒక వ్యాసంలో ఈ విమర్శ చేశారు. ప్రపంచంలోని స్వేచ్ఛాప్రియ ప్రజలు, మానవతావాదులుచేసిన విజ్ఞప్తులను, నిరసనను పెడచెవిపెటి బంగ్లాదేశ్‌లోని నిరాయుధులైన, అమాయకులైన, ప్రజాస్వామ్య ప్రియులైన ప్రజలను హత్యచేయడానికి మూడు నౌకలలో ఆయుధాలను, మందుగుండు సామాగ్రిని పాకిస్తాన్‌కు అమెరికా సరఫరా చేసినట్టు ఆ వ్యాసంలో విమర్శించారు.

బంగ్లాదేశ్ శరణార్థులకు ఆర్థికసహాయం చేయగలమని ఒక వంక హామీనిస్తూ మరొక వంక పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం చేసే విధానాన్ని అమెరికా అనుసరిస్తున్నదని విమర్శించారు.

బంగ్లాదేశ్‌లో హత్యాకాండ కొనసాగింపు

నిరాయుధులైన బంగ్లాదేశ్ ప్రజలను మూకుమ్మడిగా హత్య చేయడానికి పాకిస్తాన్ విమానాలను, రాకెట్లను, భారీ శతఘ్నులకు కూడా వాడుతున్నది.

ఈ విషయం పాకిస్తాన్ పైన్యానికి చెందిన ఏకాం అధికారి ఆకాశవాణికి యిచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఈ అధికారి ఇటీవల తూర్పు బెంగాల్ సరిహద్దు దాటి వచ్చి ఇండియాకు లొంగిపోయాడు.

తూర్పు బెంగాల్‌కు తాము బయలుదేరడానికి ముందు, ఎట్టి ప్రతిఘటనైన సహించవలదని, కాల్చి దంపివేయాలని పశ్చిమ పాకిస్తాన్ పైన్యానికి ఆదేశాలు యిచ్చినట్టు ఈ అధికారి అతవుల్లా వెల్లడించాడు.

తూర్పు బెంగాల్‌లో నిరాయుధులైన ప్రజలపై తాము పోరాటానికి వెడుతున్నట్టు ఏకాం పైన్యానికి తెలియదని అన్నారు.

పాకిస్తాన్‌ను ఎదుర్కొన్న భారతీయులతో పోరాడవలసి వుంటుందని తమకు చెప్పారని అన్నారు.

తూర్పు బెంగాల్ హత్యాకాండకు కారకులయిన వారిలో ముఖ్యుడు భుట్టో అని, అవామీ లీగ్ అధికారానికి రావడం ఆయనకు సమ్మతంకాదని, అన్నాడు. అయితే పైన్యానికికూడ అధికారం విడిచి పెట్టడం ఇష్టంలేదని ఆయనన్నారు.

తూర్పు బెంగాల్‌తో పాటు వజాన్స్‌నుకూడా పాకిస్తాన్ దోచుకుంటున్నదని ఆయన అన్నారు.

పాకకాలు, అనుపత్రులు లేని వందలాది గ్రామాలు వాయవ్య రాష్ట్రంలో వున్నాయని ఆయన తెలిపారు.

తూర్పు బెంగాల్‌లోలాగ ఎత్తూపిస్తాన్‌లో కూడా పాకిస్తాన్ పైనికాధికారులు విరంజుళ విధానాన్ని అనుసరించవచ్చునని అన్నారు.

పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ

తూర్పుబెంగాల్‌లో పైనికతర్యల వల్ల పాకిస్తాన్ ఆర్థికవ్యవస్థ బాగా దెబ్బతిన్నది.

ఈ విషయం పాకిస్తాన్ రేడియో వెల్లడించింది.

ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవన తర్యలను ఏ విధంగా గైకొనవలసన్నదే దేశాన్ని ఎదుర్కొంటున్న ముఖ్య సమస్య అని పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

జనతా పెరుగుదలకంటె ఆర్థికాభివృద్ధి తక్కువగా వుందని, విదేశీ సహాయం లభించే అవకాశం లేదని, దానివలన పరిస్థితి విషమించిందని పాకిస్తాన్ రేడియో పేర్కొన్నది.

పాకిస్తాన్‌కు భుహాయం విలువుల చేయాలని బ్రిటిష్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం చేసిన సూచనను పాకిస్తాన్ రేడియో విమర్శించింది.

గెరిల్లా చర్యలు

బంగ్లాదేశ్‌లో గెరిల్లా తర్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. వాటి వల్ల సానంగా బంగ్లాదేశ్‌లోని చాందంగావట్టణంలో రాత్రిపూట కర్ఫ్యూ విధించారు.

చాందాంగ పట్టణంలో గెరిల్లాలు పాకిస్తాన్ పైన్యంపై మెరపుదాడి జరిపారు. దాదిపరిశంగా పెక్కుమంది పాకిస్తాన్ పైనికులు మరణించారు.

జతురిపద్ద పాకిస్తాన్ పైన్యంపై గెరిల్లాలు దాడిచేశారు. ప్రాగ్‌పూర్ వద్ద అదుగుడు పాకిస్తాన్ పైనికులు మరణించారు.

రాజషాహిపద్ద పాకిస్తాన్ పైనిక దళంపై బంగ్లాదేశ్ విమోచన దళం దాడిచేసింది. ఈ సందర్భంలో జరిగిన పోరాటంలో ఏడుగురు పాకిస్తాన్ పైనికులు మరణించారు.

దాడి తరువాత గెరిలాలు వద్ద నదిలో నడవలో తప్పించుకొని పోతున్నప్పుడు పాకిస్తాన్ పైనికులు జరిపిన కాల్పులలో ఒక స్వాతంత్ర్యయోధుడు మరణించాడు.

చాందాంగలోని పోలీసుస్టేషన్‌ను ధ్వంసం చేశారు.

రెడ్‌క్రాస్ సంస్థల సహాయం

అవసరమైనంత కాలం బంగ్లాదేశ్ శరణార్థులకు అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థల సహాయం కొనసాగగలదు.

ఈ మేరకు అంతర్జాతీయ రెడ్‌క్రాస్ ప్రతినిధి విన్న కలకత్తాలో హామీనిచ్చారు.

ఇంకా శరణార్థులు వస్తున్నారని, వారు మానవికవేదనకు గురౌతున్నారని అంతర్జాతీయ రెడ్‌క్రాస్ ప్రతినిధి తెలిపారు.

పశ్చిమ జర్మనీ పార్లమెంటరీ ప్రతినిధివర్గం

బంగ్లాదేశ్‌లో మూకుమ్మడి హత్యాకాండ కొనసాగుతున్నట్టు పశ్చిమ జర్మనీ పార్లమెంటరీ ప్రతినిధివర్గం అభిప్రాయపడింది.

బంగ్లాదేశ్ సమస్యకు రాజకీయ పరిష్కారం కనుగొని, ప్రజా ప్రతినిధులకు అధికారాన్ని అప్పగించాలని, అప్పుడే శరణార్థులు తిరిగి స్వగృహాలకు వెళ్ళగలరని పశ్చిమ జర్మనీ పార్లమెంటరీ ప్రతినిధివర్గం అభిప్రాయపడింది.

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సహాయం

పాకిస్తాన్‌కు అమెరికా వెంటనే ఆయుధ సహాయాన్ని నిలిపివేయాలని పశ్చిమ బెంగాల్ కొత్త కాంగ్రెసు కమిటీ విన్న ఒక తీర్మానంలో అభ్యర్థించింది.

అమెరికా ఆయుధాలను బంగ్లాదేశ్ స్వాతంత్ర్యయోధులపైన వాడడంతోపాటు ఇండియాపై కూడా నిరయోగిస్తారని పశ్చిమ బెంగాల్ కొత్త కాంగ్రెసు కార్యవర్గం విన్న ఒక తీర్మానంలో హెచ్చరించింది.

బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీ ఎం.పి.ల భిన్నాభిప్రాయాలు

బంగ్లాదేశ్‌లో పరిస్థితి గురించి ఇద్దరు కన్సర్వేటివ్ పార్లమెంటు సభ్యులు విన్న భిన్నాభిప్రాయాలను వ్యక్తపరచారు.

పాకిస్తాన్ ప్రభుత్వం ఆహ్వానంపై రెండు వారాలపాటు ఆ దేశంలో పర్యటించిన శ్రీమతి జిలిన్లట్ ఒక రేడియో ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అక్కడి మూకుమ్మడి హత్యాకాండకు సంబంధించిన ఆధారాలు ఏమీ కన్పించలేదని అన్నారు.

ఇండియా, పాకిస్తాన్‌లలో పర్యటించి విన్న లండన్ వచ్చిన మరొక పార్లమెంటు సభ్యుడు శ్రీ టోబె జెప్సెల్ శ్రీమతి జిలిన్లట్ వ్యాఖ్యను ఖండించారు. పాకిస్తాన్ అధికారులు చెప్పిన విషయాలను ఆమె విశ్వసించారని ఆయన విమర్శించారు.

అధికారులు చెప్పిన దానిని తాము విశ్వసించలేదని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్‌లో ప్రజలను పాకిస్తాన్ పైన్యం మూకుమ్మడిగా హత్యచేస్తున్నదని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ శరణార్థులను తిరిగి స్వదేశం వెళ్ళవలసిందిగా పశ్చిమ ఇవ్వశాలమని, బంగ్లాదేశ్‌లోకంటె ఇండియాలోని శిబిరాలలోనే వారు సజీవంగా వుండేందుకు అనుకూలమైన పరిస్థితి వున్నదని ఆయన పేర్కొన్నారు.

బంగ్లాదేశ్ సమస్యకు రాజకీయ పరిష్కారం

ప్రపంచ రాజ్యాలనుంచి ఒత్తిడి ఆశించినంత లేదని శ్రీ స్వర్ణసింగ్ వెల్లడి

న్యూఢిల్లీ జులై 5 —

బంగ్లాదేశ్ సమస్యకు రాజకీయ పరిష్కారం సాధనలో ప్రపంచదేశాలు వత్తిడి తీసుకురాగలవని ప్రధానిఆదేశం చారని అయితే ఇంతవరకు అట్టిసూచన ఏమీ కన్పించడం లేదని విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నేడు లోకసభలో తెలిపారు.

శ్రీ విభూతి మిశ్రా అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబుచెబుతూ, తాము ఆశించినంతగా అంతర్జాతీయంగా హామీభూతి లభించలేదని అన్నారు.

అయితే ఇండియా పైభాగిని సమర్థించే దేశాలు లెవని అనడం సమంజసం కాదని అన్నారు. కొన్ని దేశాం పార్లమెంటు సభ్యుల ప్రకటనల ద్వారాను, కొన్ని ప్రభుత్వాల ప్రకటనల ద్వారాను ఈ విషయం వ్యక్తమయిందని అన్నారు.

ఇండియా గైకొంటున్న తర్యలకు తోడుగా అంతర్జాతీయంగా మన కృషిని కొనసాగించాలని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

వివిధ దేశాల రాజధానులకు మంత్రులు వెళ్ళిన విశయాన్ని విమర్శిస్తూ శ్రీ మిశ్రా ప్రశ్నించారు.

మంత్రుల యాత్రల తరువాత కూడా పాకిస్తాన్‌కు ఆయుధాల వస్తులు కొనసాగుతున్నదని శ్రీ మిశ్రా విమర్శించారు. ఆఫ్రికా, అరబ్ ప్రపంచం మౌనంగా వున్నాయని, ఈ పరిస్థితి రాజకీయ పరిష్కారం సాధ్యమని ప్రభుత్వం భావిస్తున్నదా అని శ్రీ మిశ్రా ప్రశ్నించారు.

రాజకీయాలలో "బలం" అవసరమని "మీరు బలంగా వున్నట్టు ప్రపంచం గుర్తించితే మీకు సహాయం చేస్తుంది" అని శ్రీ మిశ్రా వ్యాఖ్యానించారు.

శ్రీ ఎస్. ఎస్. బెనర్జీ మన మంత్రులు హామీపంతుని వంటివారు (మీ శక్తి ఇంతటిది అని గుర్తు చేస్తే అప్పుడు తమ బలాన్ని వారు గుర్తిస్తారు).

శ్రీ నర్సింగ్ నారాయణ పాండే అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబు చెబుతూ, బంగ్లాదేశ్ సమస్యకు శిఖరాగ్ర సమావేశం జరిగే అవకాశం లేదని అన్నారు.

దేశంలో మత సామరస్యం విచ్ఛిత్తికి పాక్ యత్నాలు

అప్రమత్తంగా వుండాలని కార్యకర్తలకు జనసంఘం అధ్యక్షుడు బాజ్‌పాయ్ సూచన

ఉదయపూర్, జులై 5—

దేశంలో మత సామరస్యాన్ని విచ్ఛిన్నం చేయడానికి పాకిస్తాన్ చేస్తున్న ప్రయత్నాలపట్ల మరింత జాగ్రత్తగా వుండాలని జనసంఘం అధ్యక్షుడు శ్రీ బాజ్‌పాయ్ నిన్న సూచించారు.

పార్టీ జనరల్ కౌన్సిల్ రెండు రోజుల పాటు జరిగిన సమావేశం నిన్న ముగిసింది. ఆసందర్భంగా ప్రసంగిస్తూ, దేశంలో మతోద్రేకాలను రెచ్చగొట్టడానికి పాకిస్తాన్ తన గూఢచారులను, ఎజెంట్స్‌ను పంపినట్టు తెలుస్తున్నదని అన్నారు.

పాకిస్తాన్ అనుసరిస్తున్న ఈ ఆటలను అరికట్టిందాలని, జన సంఘం కార్యకర్తలు దేశమంతటా పూర్తి మత సామరస్యం ఏర్పడేటట్టు చూడాలని పేర్కొన్నారు.

జనసంఘం ముందు ముందు తన స్వరూపాన్ని ప్రజలు పదవగాహన చేసుకొనడానికి వీలుగా చురుకైన కార్యక్రమాలను చేపట్టగలదని అన్నారు.

అందరూ అనుకొంటున్నట్టు జనసంఘం మితవాదపార్టీ కాదని, మధ్యేమార్గాన్ని అనుసరించే పార్టీ అని శ్రీ బాజ్‌పాయ్ పేర్కొన్నారు.

జనసంఘం యథాతథ విధానాలను విశ్వసించే పార్టీకాదని, నిత్య నూతనమైనదని అన్నారు

ఇటీవల కాలంలో పార్టీ తన నిజమైన స్వరూపాన్ని ప్రజలకు తెలుపకపోవడం దురదృష్టమని, ఏ కారణం వల్లనైనా గాని ఆర్థిక సామాజిక సమస్యలు ఎట పార్టీ పైభాగిని అపార్థమైనదని శ్రీ బాజ్‌పాయ్ అన్నారు.

మధ్యంతరం ఎన్నికలలో పోటీకి వాటిల్లిన పరాజయాలకు ఎక్కువ ప్రాధాన్యతనీయవలదని, జనసంఘం సిద్ధాంతాలను, కార్యక్రమాలను ప్రజలు తిరస్కరించినట్టు ఈ పరాజయాలవల్ల నిరూపితంకాదని పార్టీ అధ్యక్షుడు పేర్కొన్నారు.

శక్తివంతులైన నాయకులు, ప్రజల సహకారంగల ఏకైక పార్టీ జనసంఘమేనని, ఈ పార్టీకి స్థానంలేని కార్యకర్తలు వున్నారని, ఇది సామాన్యమైన విషయంకాదు శ్రీ బాజ్‌పాయ్ అన్నారు.

వార్షికి గల ఈ అవకాశం దృష్ట్యానే ఏదో ఒకరోజున కేంద్రంలో అధికార పక్షానికి జనసంఘం ప్రత్యామ్నాయం కాగలదని రాజకీయ విజ్ఞులు అంటున్నారని ఆయన పేర్కొన్నారు.

ఆగస్టు ఒకటవతేదీన బంగ్లాదేశ్ సమస్యపై పార్టీ ప్రారంభించే ఆందోళనగురించి ప్రస్తావిస్తూ, తమ అభిమతం ప్రభుత్వానికి చిక్కులు కల్పించడంకాదని అన్నారు.

నిడదవోలులో చింతపండు పరిశ్రమ

ఏడవ తేదీన ముఖ్యమంత్రిచే ప్రారంభం

ఎలూరు జులై 5 — పశ్చిమ గోదావరి జిల్లాలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ నెల ఏడవ తేదీన రెండు పరిశ్రమలకు ప్రారంభోత్సవం చేస్తారు.

నిడదవోలులో గ్రామీయ పద్ధతులపై నిలవ వుంచి, విదేశాలకు ఎగుమతి చేయడానికి వీలుగా చింతపండు శుద్ధి చేసే కర్మాగారానికి ప్రారంభోత్సవం చేస్తారు.

నిడదవోలుకు అరు మైళ్ళ దూరంలోని తాడిమళ్ళలో ఆస్పార్టిక్ రేకుల ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం చేస్తారు.

ప్రసిద్ధ కన్నడ కవి హెచ్. నారాయణరావు కాలధర్మం

హాస్సన్, జులై 5—ప్రసిద్ధ కన్నడ కవి శ్రీ హెచ్. నారాయణరావు నిన్న ఉదయం ఇక్కడ మరణించారు. ఈయన వయస్సు 80 సంవత్సరాలు.

శ్రీ నారాయణరావు మైసూరు జాతీయ గేయాన్ని రచించారు. మహాత్మాగాంధీ అధ్యక్షతన 1924లో జరిగిన బెల్గాం ఎ. ఐ. సి. సి. సమావేశంలో ఈ గేయాన్ని ఆలపించారు. తర్వాత ఇది రాష్ట్ర జాతీయ గేయంగా స్థానాన్ని పొందింది. కర్ణాటక ఏకీకరణ ఉద్యమంలో శ్రీ నారాయణరావు ప్రముఖ పాత్ర వహించారు.

రాజస్థాన్ కాంగ్రెసుపార్టీ నాయకత్వం

సుఖాడియా స్థానే రాజబహదూర్ ఎన్నికకు అవకాశాలు

న్యూఢిల్లీ జులై 5— రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నే డిక్కడ ప్రధానిని కలుసుకొని తన వారసుని ఎన్నిక గురించి చర్చించినట్టు తెలుస్తున్నది.

శ్రీమతి గాంధీతో తాను జరిపిన చర్చలగురించి తెలియజేయడానికి శ్రీ సుఖాడియా విరాకరించారు.

సెంట్రల్ పార్లమెంటరీ బోర్డు నేటి పాయంత్రం ఇక్కడ సమావేశమై శ్రీ సుఖాడియా తర్వాత రాజస్థాన్ రాష్ట్ర నాయకత్వానికి ఎన్నిక గురించి చర్చిస్తుంది.

శ్రీ సుఖాడియా జైపూరు బయలుదేరి వెళ్ళే ముందు రేపు తిరిగి శ్రీమతి గాంధీతో సమావేశం జరపగలరని భావిస్తున్నారు.

రాజస్థాన్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ శ్రీ సుఖాడియా స్థానంలో కొత్త నాయకుని ఎన్నుకొనడానికి జులై 8 వ తేదీన జైపూరులో సమావేశం కానున్నది.

యు. ఎన్. ఐ. విలేకరి ఇంకా ఇలా వ్రాస్తున్నారు:

రాష్ట్ర నాయకత్వానికి తగిన అభ్యర్థుల గురించి ప్రధానితో చర్చించినట్టు శ్రీ సుఖాడియా చెప్పారు.

శ్రీ రాజబహదూర్, శ్రీ రామ్ నివాస్‌మిర్ధా, శ్రీహరిదేశ్ జోషి, శ్రీ కోతారామ్ ప్రభృతుల పేర్ల ప్రస్తావనకు వచ్చినట్టు ఆయన తెలిపారు.

రాష్ట్ర కాసువధ పక్షానికి చెందిన పార్టీ నాయకత్వానికి ఎన్నిక కావడానికి గల అవకాశాల గురించి శ్రీ సుఖాడియా ప్రధానితో చర్చించారు.

శ్రీ మిర్ధాగాని, శ్రీ రాజబహదూర్‌గాని రాష్ట్ర నాయకత్వానికి ఎన్నికకావడానికి అవకాశంవున్న పక్షంలో పార్లమెంటరీ బోర్డు పార్టీ బియమావళిని మార్చవలసి వుంటుంది. ఏ రాష్ట్రంలోను కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభ్యుడుకాని వ్యక్తి ముఖ్యమంత్రిగా వుండడానికి వీలులేదన్న నిబంధనను పార్లమెంటరీ బోర్డు సడలించవలసి వుంటుంది.

కేంద్ర ప్రభుత్వానికి ఢిల్లీ హైకోర్టు నోటీసు

గాంధీ శతజయంతిలో మరణదండన వేసినందుకు

న్యూఢిల్లీ, జులై 5—గాంధీ శతజయంతి సంవత్సరంలో ఒకరికి మరణశిక్ష విధించారు. కనుక యావజ్జీవ శిక్షగా తగ్గించివేయాలని కోరుతూ మరణదండన విధింపబడిన అమృతమానుషన్ ఢిల్లీ హైకోర్టుకు విన్నవించుకోగా ముద్దాయి దరఖాస్తుపై ఎందుకు విచారణ జరుపరాదో కారణాలు చెప్పవలసిందని కేంద్రప్రభుత్వానికి ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ బి. సి. మిశ్రా నేడు నోటీసు ఇచ్చారు.

గాంధీ శతజయంత్యుత్సవం సందర్భంలో ప్రభుత్వం ఒక ప్రకటన ద్వారా మరణశిక్ష విధింపబడిన వందలాది నేరస్థుల శిక్షను యావజ్జీవ జైలుశిక్షగా తగ్గించివేశామని గుప్త తన దరఖాస్తులో పేర్కొన్నారు.

బంగ్లాదేశ్ సమస్యపై అరబ్ దేశాల వైఖరి

మనకు అనుకూలంగా లేదట

న్యూఢిల్లీ, జులై 5—బంగ్లాదేశ్ సమస్యపై ఇండియా వైఖరిని అరబ్ దేశాలు సమర్థించలేదని, అయితే కొన్ని దేశాలు మాత్రం శరణార్థులకు సహాయం చేయగలమని హామీ విచ్చాయని విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీమతీంద్ర పాల్‌సింగ్ నేడు లోకసభలో వెల్లడించారు.

శ్రీ ఎం. సత్యనారాయణ ప్రశ్నకు ఆయన ప్రాతపూర్వకంగా జవాబు యిస్తూ, కొన్ని అరబ్ దేశాలు పాకిస్తాన్ తర్యను సమర్థిస్తున్నట్టు కన్పిస్తున్నవని అన్నారు.

అరబ్ ప్రభుత్వాల వైఖరిదృష్ట్యా ఇజ్రాయెల్, అరబ్ దేశాల మధ్య వివాదంలో మన వైఖరిని మార్చుకోవగలదా? అనికూడా శ్రీ సత్యనారాయణ ప్రశ్నించారు.

ఇరవై దేశాల భూభాగాలను ఆక్రమించుకొనరాదనే విధానం దృష్ట్యా అరబ్ దేశాలను ఇండియా సమర్థిస్తున్నదని మంత్రి తెలిపారు.

సూయెజ్ కాలువ తెరిచే ప్రతిపాదన

పశ్చిమ ఆసియా సమస్య పరిష్కారంలో భాగమట

కైరో, జులై 5— సూయెజ్ కాలువను తిరిగి తెరవడం అన్నది పశ్చిమ ఆసియా సంక్షోభ పరిష్కారంలో ఒక భాగం కావాలని రష్యా, ఈజిప్టులు పునరుద్ఘాటించాయి.

మాస్కోలో జరిగిన ఉభయదేశాల విదేశాంగ మంత్రుల చర్చల అనంతరం కైరో, మాస్కోలలో ఒకే సారి సంయుక్త ప్రకటన వెలువడింది.

పైవిధ, ఆర్థిక రాజకీయ స్థాయిలలో అమెరికా మద్దతు లేదనే ఇజ్రాయెల్ తన దురాక్రమణ విధానాన్ని కొనసాగించజాలదని పూర్తిగా విశ్వసిస్తున్నట్టు ఆ ప్రకటనలో వుంది.

వియత్నాం శాంతిప్రతిపాదనలు

హనోయ్‌తో సంప్రతింపులకు అమెరికా ప్రయత్నం

వాషింగ్టన్, జులై 5—హనోయ్ ఇటీవల ప్రకటించిన శాంతిప్రతిపాదనలను గురించి ఉత్తరవియత్నాంతో సంప్రతింపులు జరపడానికి అమెరికా కొత్తప్రతిపాదన ప్రయత్నిస్తున్నారు.

పారిస్‌లోను, ఇతర దేశాల రాజధానులలోను ఈ మేరకు కృషి జరుగుతున్నది. ఉత్తర వియత్నాం అభిప్రాయాలను తెలుసుకొనడం కిసింగర్ పర్యటన లక్ష్యమని అంటున్నారు.

1971 ఆరంభనాటికి అమెరికా సైన్యాలను ఉపసంహరించితే యుద్ధ బైదీలను విడుదల చేయగలమని వియత్నాంగ్ చేసిన ప్రతిపాదన అమెరికాకు ఆమోదయోగ్యం కాదని అంటున్నారు.

'కేంద్ర బడ్జెట్ విధానం ఆర్థిక ప్రగతికి అవరోధం'

విజయవాడ టాక్సేషన్ బార్ సమావేశంలో స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ కూపర్ విమర్శ

విజయవాడ, జులై 4—

కడచిన 22 సంవత్సరాలుగా అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వ బడ్జెటు విధానం అనుచితమైనదని, ఆర్థిక పురోభివృద్ధికి రోహదకరం కాదని స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ సి కూపర్ నేడు విమర్శించారు.

డాక్టర్ కూపర్ నేడిక్కడ దుర్గాభవనంలో జరిగిన టాక్సేషన్ బార్ అసోసియేషన్ సమావేశంలో ప్రసంగిస్తూ, సాంఘిక న్యాయం, ఆర్థిక పరమైన పురోభివృద్ధి బడ్జెట్‌కు మూల ప్రాతిపదికలుగా వుండాలని, అయితే ఈ రెండింటిలో ఏదోఒక అంశానికిమాత్రమే కీలక ప్రాధాన్యంయిచ్చి రెండవ అంశాన్ని నిర్లక్ష్యంచేయడం జరుగుతున్నదని అన్నాడు.

టాక్సేషన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సుబ్బారావు శ్రీ కూపర్ ప్రతిభా విశేషాలను వివరించారు. ఆర్థిక వ్యవహారాలలో శ్రీ కూపర్ నిష్ణాతులని, కంపెనీ చట్టాలలో నిపుణులని శ్రీ సుబ్బారావు పేర్కొన్నాడు.

శ్రీ కూపర్ మాట్లాడుతూ ఆర్థిక పరమైన తమ పెంపొందింపుతూ, సాంఘిక న్యాయం పేరుమీద ప్రయత్నించాలని ఆంతేగాని కేవలం సాంఘిక న్యాయం మాత్రమే చేకూర్చాలనే ప్రయత్నం జరిగితే అది దేశంలో సంపదను క్షీణతకుగురిచేసి దారిద్ర్యాన్ని పంపిణీచేయడానికి మాత్రమే దారితీస్తుందని అన్నారు.

మన దేశంలోని మొత్తం జాతీయ సంపదను ఈ విధంగా పంపిణీచేస్తే ఎవరి ఆదాయం పెరగదని అన్నారు.

ఆర్థిక పరమైనను అభివృద్ధి పరచినప్పుడే జాతీయ సంపద పంపిణీలో తలసరి బాగా హెచ్చుగా రాగలదని ఆయన వివరించారు.

అందుచేత పేదరికాన్ని అందరికీ పంచి పెట్టే విధానానికి తిలోదకాలివ్వాలని ఆయన పేర్కొన్నాడు. త్వరితగతిని జాతీయ ఆర్థికరంగం అభివృద్ధి పరచినప్పుడే ప్రజల జీవనప్రమాణాలు పెరగగలవని అదే సమంజసమైన వ్యవస్థ నిర్మాణానికి గీటురాయి అని శ్రీ కూపర్ అభివర్ణించారు.

కేంద్ర బడ్జెటును గురించి ఆయన ప్రస్తావించి వాణిజ్య సంస్థలలోని "సేనిటరియర్ ఎగ్జిమ్యూటివ్స్" వేతనాలపై నిర్మితి విధించిన నిషేధం కలిగిస్తున్న తీవ్ర ప్రమాదకర పరిణామాలను జాతీయగలదని, మరొక విధంగా "సేదాపుల వలన"ను ప్రోత్సహించగలదని ఆయన హెచ్చరించారు.

ప్రతిపాదిత విధానం విద్యావంతులైన మన యువతను, యువకులను తీవ్రనిరాశ చేస్తుందట. వారి కార్యదక్షత పెంపొందించేందుకు అవసరమైన "ప్రోత్సాహం" అదృశ్యం కాగలదని వివరించారు.

నెలకు అయిదువేల రూపాయలకుమించి ఆదాయం వుండరాదనే అంశ విధించితే, ప్రతి వర్యవసానంగా ఆర్థిక వ్యవస్థ ఎదుగు బొదుగులేకుండా స్థంభించే స్థితి ఏర్పడగలదని శ్రీ కూపర్ హెచ్చరించారు.

"పరిమిత వేతనాలు"గల వర్గమే చిత్తశుద్ధితో పన్నులను కట్టేవనీ, వారిపైనే అంతిమం పడిందడం సమంజసమైన తర్కంగా కల్పించడం సంభవమని అన్నారు.

ఈ సందర్భంలో డాక్టర్ కూపర్ ప్రస్తుత పన్నుల వ్యవస్థను కీలకంగా విమర్శించారు. సాలీన 40,000 రూపాయలకు మించి ఆదాయ సంపాదించితే, ఆపైన వచ్చే ఆదాయంలో నూటికి 70 వంతులు పన్నులకింద తర్పణలివలసివుందని, ఇట్టి పరిస్థితిలో ఆర్థిక వ్యవస్థను పెంపుదల చేసే పర్యాయం ప్రోత్సహం ఎలా వుటుందని ప్రశ్నించారు.

పన్నుల విధానాలు

ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, పన్నుల ఎగవేత దోరణి పెంపుదలకు దోహదకరంగా వున్నాయని శ్రీ కూపర్ అన్నారు.

ఇట్టి విధానం ప్రభావం సాంఘిక విలువపైనకన్నా ఎక్కువగా పన్నుల్ని కలుగజేస్తాయనిఆయన హెచ్చరించారు.

లాభాపేక్ష మానవసహజమని, అయితే లాభాపేక్ష సీదమైన పద్ధతిగా భావిస్తారని, ఇట్టివృత్తి లేకపోతే ఆర్థికాభివృద్ధి జరగదని ఆయన అన్నాడు.

ఆధ్యాత్మిక చింతనగలవారు సయితం పన్నుల ఎగవేతకు దిగడం జరుగుతున్నదని అదేవ్యవస్థలో 'లాబ్జాస్'ను పీడ మైనదిగా కూడా పరిగణిస్తారని అన్నారు.

ప్రభుత్వ నాయకుల మాటలకు, చేతలకు వున్న వ్యత్యాసాన్ని శ్రీ కూపర్ ప్రస్తావించి, ఇటీవల ఎన్నికల సందర్భంలో బ్రిటన్ ప్రధాన్యం సంపాదించిన ఒకానొక కేంద్ర మంత్రి, కొత్త కాంగ్రెసు అగ్రనాయకు లొకరు ఒక వ్యాపారివద్దకు విరాళానికి వెళ్లారని, పన్నులను వివరించగా విధించితే తాను విరాళ మివ్వనని అవ్యాపారి అన్నారని, దానికి, కాంగ్రెసు నాయకుడు సమాధానం యిస్తూ మేము పన్నులను వేస్తుంటాము. మీరు వాటిని ఎగవేస్తుంటారు అని అన్నారని వెల్లడించారు.

సంపన్నులపై పన్నులను విధిస్తున్నామనే అభిప్రాయం కలిగించడానికి తాము పన్నులను వేస్తామని, లేకపోతే "తనకు యిమానులైన"-చార్టర్ మెంటు సభ్యులు అంగీకరించరని ఒక మాజీ ఆర్థిక మంత్రి తనతో అన్నారని శ్రీ కూపర్ అన్నాడు.

ప్రభుత్వ విధానాల ఫలితంగా సంపన్న వర్గాలకు చెందిన యువకులు పిన్నవయసునుంచి కూడా పన్నులను ఎలా ఎగవేయవచ్చు అనే దానిని నేర్చుకొంటున్నారని శ్రీ కూపర్ అన్నారు.

ఇట్టి ధోరణులు సమాజంపై దుష్ఫలితాలకు దారితీయగలవని అన్నారు.

టాక్సేషన్ బార్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ పి.ఎల్.ఎన్. ప్రసాద్ వందన సమర్పణ చేశారు.

రామేశ్వరం కొస్తా సమీపాన జులై మూడవ తేదీన జరిగిన పడవ ప్రమాదంలో నల్గురు మరణించారు.

ఇరువై యేళ్ళుగా పాదయాత్ర

న్యూఢిల్లీ, జులై 4 — కడచిన 20 సంవత్సరాలనుంచి చెప్పులు లేకుండా కాలినడకనే దేశ పర్యటన జరుపుతున్న వ్యక్తి వింత కోరిక ఒకటి తెలియవచ్చింది.

అల్లులా సొహరాబ్ మొఘోలా వయస్సు 58 సంవత్సరాలు. ఆయన కాలినడకతో దేశ పర్యటన జరుపుతున్నాడు.

ఆయన కాకీ దుస్తులతో పర్యటిస్తున్నారు. చొక్కాపై "టూరిస్ట్" అని నాల్గు భాషలలో వుంటుంది. ఇప్పటికి 38 వేల కిలోమీటర్లు దూరం పరిధాడు.

అలా కాలి నడకతో దేశ పర్యటించి నే ప్రాణాలు వదలాలని అనుకుంటున్నారట.

నిరుద్యోగులైన ఇంజనీర్లకు రైల్వే కంట్రాక్టులు

మంత్రి శ్రీ హనుమంతయ్య వెల్లడి

పూనా, జులై 4— దేశంలోని నిరుద్యోగులైన ఇంజనీరింగ్ పట్టభద్రులకు విశేష ఉద్యోగావకాశాలను కల్పించడానికి ఇండియా. రైల్వేలు సంకల్పించాయి.

రైల్వేల మంత్రి శ్రీ కె. హనుమంతయ్య నేడిక్కడ మాట్లాడుతూ, బృహత్తరమైన తమ నిర్మాణ కార్యక్రమాలను నిర్వహించడంలో సంప్రదాయబద్ధమైన పద్ధతులను విడనాడాలని రైల్వేలు నిశ్చయించుకున్నట్లు వెల్లడించారు.

నిరుద్యోగులైన ఇంజనీరింగ్ పట్టభద్రులకు రైల్వే కంట్రాక్టు నివ్వడంలేనట్లు ఆయన చెప్పారు.

వారికి సులభ పద్ధతులలో ఋణసహాయం చేయడానికి కూడా రైల్వేలు నిశ్చయించినట్లు శ్రీ హనుమంతయ్య ప్రకటించారు.

వనమహోత్సవం సందర్భంలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి రాష్ట్రపతి భవనంలో మామిడి మొక్కను నాటుతున్నప్పటి దృశ్యం

జౌళి వస్త్ర వాణిజ్యంలో ఇండియాకు బ్రిటన్ పోటీ

జినీవా ఒప్పందం పరిరక్షణ సంఘానికి భారతదేశం ఫిర్యాదుచేసే అవకాశం కలదట

న్యూఢిల్లీ, జులై 4—

భారతీయ వస్త్రాలపై దిగుమతి సుంకాలు విధించాలని బ్రిటన్ నిర్ణయం గైకొన్నందువల్ల భారతీయఎగుమతులు స్తంభించిపోవడమే కాకుండా ఇండియాకు పోటీగా తయారు కావడానికి తోడ్పడగలదని ఇండియా గాట్ సంస్థకు తెలియజేయగలదని భావిస్తున్నారు.

జౌళి పరిశ్రమపై జినీవా ఒప్పందాన్ని పరిరక్షించడానికి వాణిజ్య సుంకాల ఒప్పందం వర్తకపేషక సంఘం (గాట్) ఏర్పడింది. ఈ సంఘానికి బ్రిటన్ నిర్ణయంపై ఇండియా ఫిర్యాదు చేయాలనుకొంటున్నారు.

జినీవా ఒప్పందంలో ఇండియా, బ్రిటన్‌లు భాగస్వాములు.

వర్ధమాన దేశాలకు జౌళి వస్త్రాల ఎగుమతుల విషయంలో ఇతోధిక సౌకర్యాలు కల్పించాలన్నది జినీవా ఒప్పందంలోని ప్రాథమిక సూత్రం. బ్రిటన్ నిర్ణయం ఈ ప్రాథమిక సూత్రాన్ని ఉల్లంఘించి చేసినదే.

ఒప్పందం పరిరక్షణసంఘం సూత్రాలకు కూడా బ్రిటన్ విరుద్ధంగానే నిర్ణయించింది.

వచ్చే సంవత్సరం ఎప్రిల్‌లో వాణిజ్యం అభివృద్ధి వ్యవహారాలపై బహుళాజ్యసమితి దేశాల సమావేశం జరిగి నపుడు ఈ సమస్య కూడా చర్చనకు వచ్చే అవకాశాలు లేకపోలేదని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

అంతర్జాతీయ స్థాయిలో చేసిన వాగ్దానాలను విరుద్ధంగా వ్యవహరించడమే కాకుండా బ్రిటన్ నైతికాన్ని నిర్ణయం ఉభయ దేశాల మధ్యగల సౌహార్దతకు ఒప్పందానికి విరుద్ధంగా వున్నది.

బహుళ దేశాల ఆర్థిక వ్యవస్థలో బ్రిటన్ వర్తమాన స్థానం సంపాదించిన తరువాత భారతీయ వస్త్రాలపై దిగుమతి సుంకం విధించడం మిగిలినదేశాలకు కూడా వ్యాపించ గలదన్న ఆందోళన భారత వర్గాలలో నెల్లివిరుస్తున్నది.

"పార్లమెంటుకు ఇక పోటీచేయబోను"

జనసంఘ అధ్యక్షుడు శ్రీ బాజ్‌పాయ్ ప్రకటన

ఉదయపూర్, జులై 4— తిరిగి తాను పార్లమెంటుకు పోటీ చేయనని జనసంఘ అధ్యక్షుడు శ్రీ బాజ్‌పాయ్ నేడిక్కడ ప్రకటించారు.

శ్రీ బాజ్‌పాయ్ నేడు, పార్లమెంటరీ కొన్సెర్ తుదిరోజు సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

తాను ఇప్పటికి 15 ఎండ్లుగా పార్లమెంటరీ జీవితం గడిపానని, ఈ కాలపరిమితి పూర్తికాగానే తిరిగి తాను పార్లమెంటు ఎన్నికలలో పోటీచేయ బోనని ఆయన అన్నారు.

తాను ఇక పైన పార్టీ నిర్మాణ వ్యవహారాలపట్ల, నిర్మాణ కార్యక్రమాలపట్ల శ్రద్ధ వహించ దలచానని శ్రీ బాజ్‌పాయ్ చెప్పారు.

అంతో ఇంతో రచనలు చేయాలనికూడా సంకల్పించినట్లు ఆయన తెలిపారు.

కాలిగ్రఫిస్టులకు వర్కింగ్ జర్నలిస్టుల వేతనాలు

న్యూఢిల్లీ, జులై 4— పత్రికలలో పనిచేసే చిత్రకారులు (కాలిగ్రఫిస్టు) కూడా వర్కింగ్ జర్నలిస్టులేనని, వారు కూడా వేజ్‌బోర్డు సిఫారసుల మేరకు వేతనాలు తీసుకొనడానికి అర్హులని ఢిల్లీ లేబర్ కోర్టు న్యాయమూర్తి శ్రీ ఆర్. బచేలా తీర్పు ఇచ్చారు.

పచ్చి నెలలో బంగ్లాదేశ్ సమస్య

న్యూఢిల్లీ, జులై 4— బంగ్లాదేశ్ సమస్యపై అంతర్జాతీయ స్థాయిలో ఒక సమస్యను లెవెన్టియలో జరిపాలని లోక్‌సభ నిశ్చయించాయి. అయితే తూర్పు బెంగాల్‌లో పరిస్థితి తీవ్రమవుతున్నందువల్ల ఈ సమస్య అగస్టు 14 నుంచి 16 వరకు జరుగుతుంది.

శ్రీ కె.ఎల్.ఎన్.ప్రసాద్

కొత్త కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సభ్యత్వం

న్యూఢిల్లీ జులై 5— కొత్త కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలకి కొత్తగా నేడు సభ్యులుగా తీసుకున్న వారిలో రాజ్యసభలో ఇండిపెండెంటు సభ్యుడైన శ్రీ కె ఎల్. ఎన్. ప్రసాద్ వున్నాడు.

పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం నేడు కొత్తగా సభ్యులుగా తీసుకొన్న మిగతా వారు: శ్రీయుతులు సురేష్‌దేశాయ్ (ప్రాంత కాంగ్రెస్). యు. ఎన్. మహీదా (ఇండిపెండెంట్) వీరు ఉత్తరప్రదేశ్ గుజరాత్ నుంచి ఎన్నికైన వారు.

బాల నేరస్తుల శిక్షా విధానంలో అభ్యుదయం

శిక్ష అనుభవిస్తూకూడా విద్యాభ్యాసం చేస్తున్నారట

హైదరాబాద్, జులై 5— జైలు శిక్షను అనుభవించే బాలనేరస్తులు చదువుకొనడానికి వారిని సర్టిఫైడ్ స్కూళ్ళలో చేర్చడం వుండేదని దాని నేరస్తులు ఎలాంటి కాలాలు లేకుండా హైస్కూళ్ళకు, కాలేజీకి వెళ్ళి, చదువుకొనడానికి వారికి కల్పించిన ప్రయోగాత్మక సౌకర్యాలు జయప్రదమైనట్టు జైలు శాఖ అధికారి తెలిపారు.

జైలు శిక్ష అనుభవించే బాల నేరస్తులలో ఒకరు పట్టభద్రుడై ఇక్కడి ఒక బ్యాంకులో క్యాషియర్ ఉద్యోగం చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నాడు.

రాష్ట్రంలో నాలుగు సర్టిఫైడ్ స్కూళ్ళు వున్నాయని వాటిలో మూడు నేరాలుచేసి శిక్షలు అనుభవించే బాలురకు, ఒకటి బాలికలకు ప్రత్యేకించడం జరిగిందని వాటిలో వున్న 500 మంది బాల నేరస్తులలో నందమంది బాలికలని జైలు శాఖ అధికారి పేర్కొన్నాడు. ఈ సర్టిఫైడ్ స్కూళ్ళలో చేర్చిన బాలబాలికలకు ప్రాథమిక విద్య వరకు విద్యను బోధించడం జరుగుతుంది.

ఈ చదువు పూర్తి చేసుకొన్న విద్యార్థులలో అర్హతకలిగినవారిని ఎన్నికచేసి, వారిని ఉన్నత విద్యాభ్యాసానికి హైస్కూళ్లకు, కాలేజీ చదువులకు పంపాలని ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, ఈ ఉత్తర్వులను ప్రయోగాత్మకంగా అమలుజరిపి నందువల్ల ఎలిమెంటరీ స్కూళ్ళలో నందమంది విద్యార్థులకు సెలక్టివ్‌లేనన్ ఏర్పాటు హామీకావడానికి వీలుకల్పించడం జరిగిందని, ఇదిచ బాగుందని ఇప్పుడు కాలేజీలో చదువుతున్నారని. అడుగుడు పారిటెక్నిక్ లోను, ఐ. టి. ఐ. లలో శిక్షణ పొందుతున్నారని, వీరి చదువుకు అయ్యే అన్ని ఖర్చులను ప్రభుత్వం భరిస్తున్నదని. వీరిని గురించి ఇంతవరకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదని ఆయన చెప్పాడు.

వీరు ఎక్కడ ఎట్టి కామాలు లేకుండా కాలేజీలకు వెళ్ళి సర్టిఫైడ్ స్కూళ్ళకు తిరిగి వస్తున్నారని జైలు శాఖ అధికారి తెలియచేశారు.

జాతీయ పత్రికల పట్ల వినోబాభావే ఆసక్తి

ఇండోర్, జులై 5 — దేశంలో వెలువడే జాతీయ ప్రాంతీయ పత్రికలను, దేవనాగరికలో ముద్రించబడిన ఇతర గ్రంథాలను మాత్రమే చదవబడాలని ఆచార్య వినోబా భావే నిశ్చయించుకొన్నారు.

అయితే ఈ నిర్ణయం విదేశ పత్రికలు, పుస్తకాలకు వర్తించదట.

పాకిస్తాన్‌కు రష్యా ఆయుధాల సప్లయి

భారతప్రభుత్వం వైఖరిపట్ల శ్రీ పి.కె. దేవ్ మరికొందరు మాజీ ఎం. పి. ల ఆందోళన

న్యూఢిల్లీ, జులై 5—

పాకిస్తాన్‌కు సోవియెట్ ప్రభుత్వం ఆయుధాల సప్లయి చేస్తున్నదని వస్తున్న వార్తలపట్ల లోకసభలో స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ పి. కె. దేవ్, మరికొందరు మాజీ పార్లమెంటు సభ్యులు నేడు తీవ్రమైన ఆందోళన ప్రకటించి, నిశితంగా విమర్శించారు.

శ్రీ దేవ్ ఒక ప్రకటనచేస్తూ, ఈ వార్తల ప్రకారం బంగ్లాదేశ్ సమస్యపై కేంద్ర ప్రభుత్వం విధానం పూర్తివైఫల్యంగా పేర్కొనవచ్చునని అన్నాడు.

దౌత్య వర్గాల ద్వారా భారత ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ "అగ్ర రాజ్యాలు ఇస్లామాబాద్‌కే ఇంకా సహాయం పంపుతున్నాయి" అని శ్రీ దేవ్ అన్నాడు.

ఈ రాజ్యాలు వ్యవహారాలు దృష్ట్యా పాకిస్తాన్‌కు సహాయం యివ్వకుండా వుండాలని శ్రీ దేవ్ పేర్కొన్నాడు.

ఇంతకూ ఈ ప్రభుత్వం నుంచి స్వతంత్ర పార్టీ ఆశిస్తున్న కనీసకార్యక్రమం గా దేశాన్ని వెంటనే గుర్తించి, జరిగిన అక్కడి ఉద్యమానికి సహాయపడవలసినదని శ్రీ దేవ్ అన్నాడు.

"కసు విప్పు"

మాజీ పార్లమెంటు సభ్యులైన శ్రీయుతులు భానూప్రకాష్‌సింగ్, ప్రొఫెసర్ బలరాజ్ మధోక్, మేజర్ రణజిత్‌సింగ్, త్రివుర మహారాజా ఒక ప్రకటనచేస్తూ భారతదేశానికి ఏకైక మిత్రదేశం సోవియెట్ యూనియన్ అని భారత ప్రభుత్వం చెప్పిన మాటలను నమ్మిన ప్రజలకు నేటి పరిణామాలు కనువిప్పు కలిగించాలని అన్నారు.

పాకిస్తానను సోవియెట్ అందిచ్చేస్తున్న ఆయుధ సహాయం గురించిన వార్తలు, బంగ్లాదేశ్ సమస్యపై రష్యా ఇండియా పట్లనే వున్నదన్న విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ మాటలు ఎంత బూటకాలో నిరూపించాయని వీరు విమర్శించారు.

"ఇంతకన్నా మన విదేశాంగ విధానంలో పొరపాటైన పైవల్యం మరొకటి వుంటుందా" అని వీరు ప్రశ్నించారు.

భారత ప్రభుత్వానికి కనువిప్పు కాగలదని ఆశిస్తున్నామని వారు అన్నారు.

బంగ్లాదేశ్ సమస్య పరిష్కారానికి ఏ దార్య తీసుకొన్నా స్వతంత్ర ప్రతిపత్తిపై ఆధారపడి చేయాలని వారు కోరారు.

జి.టి. ఎక్స్‌ప్రెస్‌కు అదనపు బోగీ

వారంలో మూడురోజులు ఏర్పాటు

హైదరాబాద్, జులై 5— మద్రాసు-ఢిల్లీల మధ్య నడిచే గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌కు వారంలో మూడురోజులపాటు అదనంగా మూడవతరగతి బోగీని తగిలిస్తారు.

మద్రాసువెళ్ళే జి. టి. ఎక్స్‌ప్రెస్‌కు ఆదివారం, బుధవారం, గురువారాలలో న్యూఢిల్లీ వెళ్ళే జి టి. ఎక్స్‌ప్రెస్‌కు ఆదివారం, గురువారం, శనివారాలలో ఈ అదనపు బోగీని తగిలిస్తారు. ఇందుకు రిజర్వేషన్ అవసరం లేదు.

ఈ ఏడాది వరి పంటకు 'జమ్ము' కలుపువల్ల ముప్పు

నిర్మూలన చర్యలకు రాష్ట్ర వ్యవసాయ శాఖాధికారి ఆదేశం

విజయవాడ, జులై 4—

ఈ ఏడాది వరిపంటకు "పైపా ఆగస్టాటా" (జమ్ము కలుపు) మహామారివలె పటుకొన్నదని, అది తీవ్రంగా వ్యాపిస్తున్నదని గుంటూరు జిల్లాలో ఇటీవల పర్యటించిన వ్యవసాయ శాఖాధికారి ప్రకటించారు

ఇది జాతీయ సమస్యగా కూడా పరిణమించే ప్రమాదం కూడా కలదని వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీ ఎస్. వెంకటరత్నం అన్నారు.

యంత్రసహాయంతో గాని వినాయువ పద్ధతులతో గాని ఈ కలుపును పూర్తిగా నిర్మూలించడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కలుపు తీవ్రతపై చర్యలను సర్వే జరుపవలసిందిని ఆదేశించారు.

ఆయన జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటరత్నంతో చర్చలు జరిపారు.

నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింద సాగవుతున్న భూములపై వాస్తవపు ఎదవు ప్రభావాన్ని తెలుసుకొనడానికి జిల్లాలో 20 చోట్ల పరిశీలన భూములపై పరిశీలన జరుపవలసిందని కూడా అధికారులను ఆదేశించారు.

చిట్‌ఫండ్ డైరెక్టర్‌గా రాష్ట్ర రిజిస్ట్రేషన్ అధికారి నియామకం

హైదరాబాద్, జులై 5— రాష్ట్ర రిజిస్ట్రేషన్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను రాష్ట్ర ప్రభుత్వం చిట్‌ఫండ్ రిజిస్ట్రార్‌గా నియమించింది.

ప్రస్తుత రిజిస్ట్రార్లు ఇన్‌స్పెక్టింగ్ అధికారులుగాను, సబ్ రిజిస్ట్రార్లు రిజిస్ట్రార్లుగాను నియమించింది.

ఏ ప్రాంతంలోనైనా ఒకరికంటే ఎక్కువ మంది సబ్ రిజిస్ట్రార్లువుంటే సీనియర్ సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రారుగా ఈ విధులు నిర్వహిస్తారు.

నాగిరెడ్డి కేసులో విచిత్ర పరిణామం

పోలీసులు ఇచ్చిన రికార్డులలో వ్యత్యాసం : విచారణ నేటికి వాయిదా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 5— విద్యుత్ కమ్యూనిస్టులకేసు విచారణజరుపుతున్న ప్రత్యేక అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ కె. వెంకటరమణ నేడు ప్రాసిక్యూషన్ వారు కోర్టుకు సమర్పించిన రికార్డుకు, ముద్దాయిలకు అందజేసిన రికార్డుకు మధ్య తేడాలున్నందున విచారణ రేపటికి వాయిదా వేశారు.

అప్పుడు జడ్జి ఈ కింది విధంగా ఉత్తరువు జారీచేశారు.

ముద్దాయిల న్యాయవాది స్వయంగా వాదించుకుంటున్న ముద్దాయిలు ఎగ్జిబిట్ 1ఎ గా దాఖలు చేసిన రికార్డుకు తమకిచ్చిన రికార్డు నకలుకాదని, వాటిమధ్య తేడాలున్నాయని వాదించారు. కోర్టు.

అసలు కాపీకి, నకలుకు ఎందుకు తేడు వచ్చిందోనన్న అంశంపై ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్‌ను ఎక్జామిన్ చేస్తామని కూడా జడ్జి అన్నారు.

ప్రాసిక్యూషన్ సాక్షి శ్రీ దారపోలి వీరయ్యను విచారిస్తున్న సందర్భంగా స్వయంగా వాదించుకొంటున్న ముద్దాయి శ్రీ తరిమెల నాగిరెడ్డి కోర్టుకు, దాని నకలని తమకిచ్చిన రికార్డుకు అసలు పొంతన లేదని ఈ సందర్భంలో కేసు విచారణ జరవడం అత్యంతకఠినమని కోర్టుకు మనవిచేశారు.

పోలీసువారు ఒకే కేసుకు సంబంధించిన రెండు మూడు రికార్డులను తయారుచేస్తున్నారని, ఏది ఎక్కడ అవసరమైతే దాన్ని అక్కడ ఉపయోగించుకుంటున్నారనడానికి ఇంతకంటే విచారణం వేరేఅవసరం లేదని, ఇది రాజ్యాంగ విరుద్ధమైన చర్యని విమర్శించారు.

ప్రాసిక్యూషన్‌వారు మొత్తం కేసునే బనాయించారు. తప్పుడు రికార్డులను ప్రవేశపెడుతున్నారని తాము చాలాకాలంగాచేస్తున్న ఆరోపణలకు ఈనాటి సంఘటన ఒక ఉదాహరణ మాత్రమేనని తీవ్రంగా ఆరోపించారు.

కిమ్మనకుండా కూర్చున్న ప్రభుత్వ న్యాయవాది దీనికి సమాధానం చెప్పాలని శ్రీ నాగిరెడ్డి పట్టుపడితే "ప్రాసిక్యూటర్ శ్రీ ఈశ్వరరెడ్డి ముద్దాయిలిచ్చిన రికార్డుకు, తాము కోర్టుకిచ్చిన రికార్డుకు మధ్య తేడావుందని అంగీకరించారు. ఇన్వెస్టిగేషన్ చేసిన ఆఫీసర్‌ను ఈ విషయంలో ఏదారిస్తే విషం తెలియగలదని ప్రాసిక్యూటర్ సూచించారు.

ప్రభుత్వం ఆడుతున్న నాటకంలో ఇది భాగమని, తమకొచ్చిన కాపీకి అసలు రికార్డు కూడా ఏదో ఒకటి వుండితీరాలని, ఇదేదో అసలు రికార్డు లేకుండా తయారు చేసిన నకలు కాపీ అంటే నమ్మడానికి వీలులేదని ఈ విషయంపై ప్రాసిక్యూటర్ తమ సంతృప్తి చెప్పుకోవాలని శ్రీ నాగిరెడ్డి గట్టిగా కోరారు.

"డాకర్ చెన్నారెడ్డి ద్రోహంచేస్తున్నారు"

కాచిగూడా విద్యార్థి నాయకుల ఆరోపణ

హైదరాబాద్, జులై 5— ప్రత్యేక తెలంగాణా కోర్కెను విడనాడిందా తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షులు డాక్టర్ చెన్నారెడ్డి మరి ఒకసారి తెలంగాణా ప్రజలకు ద్రోహంచేస్తున్నారని, కాచిగూడా విద్యార్థుల కార్యదర్శి సంఘం ఉపాధ్యక్షులు శ్రీ కె. సుధాకర్, శ్రీ ఎ. అశోక్ కుమార్ నేడిక్కడ చేసిన ప్రకటనలో ఆరోపించారు.

1969లో డాక్టర్ చెన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణా ప్రజలకు ద్రోహం చేశారని, ఆయనే ఇప్పుడు తిరిగి ద్రోహం చేస్తున్నారని వారు ఆరోపించారు.

సికిందరాబాద్‌లో ఆడిటోరియం

హైదరాబాద్, జులై 5— సికిందరాబాద్‌లో ఆడిటోరియం నిర్మించాలని కొందరు అంటున్నారట! ఈ కళాకారులు జులై రెండవ తేదీన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుతో చెప్పబోతున్నారు.

ఈ ప్రతినిధివర్గానికి శ్రీ కె. కె. కుమార్ నాయకత్వం వహిస్తారు.

అసెంబ్లీ ఎన్నికలలో 50 మంది స్వతంత్ర పార్టీ అభ్యర్థుల పోటీ

—విజయవాడలో శ్రీ కూపర్ ప్రకటన

విజయవాడ, జులై 4—

ఆంధ్రప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్‌లలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో తమ పార్టీకి విజయావకాశాలు బాగావున్నాయని స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్. సి. కూపర్ నేడు విశ్వాసం వెలిబుచ్చారు.

శ్రీ కూపర్ ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టీ కార్యవర్గం సమావేశం సందర్భంగా ఇక్కడికి వచ్చారు. రాష్ట్ర కార్యవర్గం పార్టీ నిర్మాణ సమస్యలను చర్చించుతున్నది.

శ్రీ కూపర్ పత్రికలవారితో మాట్లాడుతూ పైవిధంగా ప్రకటించారు.

అధికార కాంగ్రెస్ ఇటీవల జరగనున్న ఎన్నికలలో యిచ్చిన వాగ్దానాలను అమలుపరచనందున, ప్రజల ఆశలు అడియాసలైనాయని శ్రీ కూపర్ అన్నాడు.

ఇప్పుడు ప్రకటించిన ఇంతకాలంగా స్వతంత్ర పార్టీ చెబుతున్న దాంట్లో వాస్తవాలను గుర్తించుతున్నారని ఆయన అన్నాడు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరిగే ఎన్నికలలో పార్టీ 50 మంది అభ్యర్థులను పోటీకి పెట్టనున్నదని శ్రీ కూపర్ చెప్పారు. గత కొన్ని నెలలుగా రాష్ట్రంలో పార్టీ ప్రతిష్ఠ తగినంతగా ఇనుమడించినట్లు ఆయన పేర్కొన్నాడు.

వచ్చే సెప్టెంబర్‌లో బెంగుళూరులో జాతీయ సమితి సమావేశం అనంతరం స్వతంత్ర పార్టీ నిర్దిష్టమైన కార్యక్రమాలతో ప్రజలముందుకు రానున్నదని శ్రీ కూపర్ తెలియచేశారు.

తాము సూచించే కార్యక్రమాలను, అధికార కాంగ్రెస్‌తోసహా యితర ఏ పార్టీ కార్యక్రమాలన్నా కూడా సత్ఫలితాలనివ్వగల విధంగా అమలు పరచవచ్చునని ఆయన అన్నాడు.

పొత్తు రాజకీయాలు

ఇతర పార్టీలతో పొత్తు తుదముట్టకోవడానికి సిద్ధమేనా అని విలేకరులు అడుగగా ఇతర పార్టీలతో తమ పార్టీ బహిరంగపరచదని శ్రీ కూపర్ సమాధానం ఇచ్చారు.

అయితే, స్థానికంగా ఇతర "ప్రజాస్వామిక పార్టీలతో ఎన్నికల సర్దుబాట్లకు అవకాశాలను ఆయన కాదనలేదు.

మరొక ప్రశ్నకు శ్రీ కూపర్ సమాధానం యిస్తూ ట్రేడ్ యూనియన్ ఉద్యమాలలో ప్రత్యక్షంగా పార్టీ పాల్గొనరాదన్న విధానాన్ని ఇప్పుడు సడలించబోమని చెప్పారు. కొన్ని పరిమితులను లోబడి పార్టీ సభ్యులు ఇతర పైన ట్రేడ్‌యూనియన్ కార్యకలాపాలలో పాల్గొనడానికి అవకాశం వుంటుందని శ్రీ కూపర్ చెప్పారు.

బ్యాంకుల జాతీయకరణవల్ల దుష్ఫలితాలు వచ్చాయని, ఇందుకు సగర్వాలు పతన ఒక ఉదాహరణ అని శ్రీ కూపర్ అన్నారు. ఈ సమస్యపై పూర్తి విచారణకు ఉన్నతాధికార సంఘం నియమించాలని ఆయన కోరారు.

బంగ్లాదేశ్ సమస్య

బంగ్లాదేశ్ నుంచి 80 లక్షల శరణార్థులు ఇండియాకు తరలివచ్చారని, ప్రభుత్వం ఇప్పుడు బడ్జెట్‌లో కేటాయించిన 70 కోట్ల రూపాయలు సరిపోవని నేటి సాయంత్రం ఇక్కడ జ్యూనియర్ ఛేం

పశ్చిమ బెంగాల్‌లో శాంతి భద్రతల పునరుద్ధరణ

సైన్యం సహకారంతో కృషి చేయగల పథకంపై ఉన్నతస్థాయిలో చర్చలు

కలకత్తా, జులై 4—

పశ్చిమ బెంగాల్‌లో శాంతి భద్రతలను నెలకొల్పడానికి తదుపరి ముసాయిదా పథకంపై నేడిక్కడ అగ్రస్థాయి సమావేశం జరిపింది. ఈ సమావేశానికి పశ్చిమ బెంగాల్ వ్యవహారాల మంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరే కూడా హాజరైనారు.

విధ్వంసకాండను అణచివేయడంలో పౌరసరిహద్దులకు సహాయం చేయడం, కలకత్తా నగరానికి, బెంగాల్ పోలీసు దళాల భద్రతకు ప్రయత్నించడం ఈ ముసాయిదా లక్ష్యం.

సమావేశం అనంతరం శ్రీసిద్ధార్థ శంకర్ రే విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతల రాహిత్యం ప్రభుత్వానికి సమస్యగా పరిణమించిందని, ఈ సమస్యను విజయవంతంగాను, శక్తివంతంగాను పరిష్కరించకపోతే పశ్చిమ బెంగాల్ భవిష్యత్తు అందకారమయంగా వుండగలదని అన్నారు.

జులై ఏడవతేదీన శ్రీ రే వివిధ రాజకీయ పార్టీల నాయకులనుకలుసుకొని, శాంతి భద్రతలను మెరుగుపరచడానికి గైకొనదగు చర్యలపై వర్చలు జరుపుతారు.

శ్రీ సిద్ధార శంకర్ రే ప్రతిపత్తి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు శ్రీ సిద్ధార్థ శంకర్‌రాయ్ సంధాన కర్తగా వ్యవహరించాలనియంతేగాని రాష్ట్ర పరిపాలనాధికారిగా వుండరాదని పి. ఎస్. పి. పార్లమెంటరీ నాయకుడు శ్రీ సమర్‌గుహ నే డిక్కడ అన్నారు.



గిద్దలూరు సమితి తురిమెళ్ల గ్రామం పద్ద గుండ్లకమ్మ పంపింగ్ పథకానికి మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి శంకుస్థాపన చేసినప్పటి చిత్రం. పథకానికి ఎత్తుపై పున శాసనసభ్యులు శ్రీ పిడతల రంగారెడ్డిని కూడా చూడవచ్చు

అమృతమైన కాలనాగ విషం!

న్యూఢిల్లీ, జులై 4— ప్రాణం తీసే త్రాచుపాము, ప్రాణంతీసే కాన్సర్ ప్రాణం నియంత్రణకి ఉపయోగపడుతుంటుంది.

త్రాచుపాము గరళం కొన్ని రకాల కాన్సర్‌లను నివారించడానికి ఉపయోగించవచ్చునని కొందాయి లాని కాన్సర్ పరిశోధనసంస్థ జరిపిన ప్రయోగాలవల్ల ఋజువు అయింది.

కొన్ని రకాల కాన్సర్ వ్యాధులను నివారించగల విషంలేని మానవశృష్టులను పాములలో కనుగొన్నారు.

నివంలేని సర్పజాతి కృత్రిమ న్యూక్లియర్ కణాలను మాత్రమే ధ్వంసం చేస్తాయని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు.

లోకసభ ఎన్నికలలో అధికార దుర్వినియోగం

విచారణ సంఘం నియమించాలని భారతీయ జనసంఘ్ జనరల్ కౌన్సిల్ విజ్ఞప్తి

ఉదయపూర్, జులై 4—

మార్చిలో లోకసభ ఎన్నికల సందర్భంగా జరిగిన అధికార యంత్రాంగం దుర్వినియోగం, తదితర అవకతవకలను గురించి విచారణ జరిపేందుకు ఒక కమిషన్‌ను నియమించాలని అఖిలభారత జనసంఘ్ జనరల్ కౌన్సిల్ ప్రభుత్వాన్ని కోరింది.

జనరల్ కౌన్సిల్ సమావేశంలో నేడు రాజకీయ తీర్మానంపై చర్చ సందర్భంగా అనేకమంది సభ్యులు సూచనమేరకు న్యాయ విచారణ సంఘాన్ని నియమించాలని ఒక పవరణ తెచ్చారు.

రాజకీయ తీర్మానాన్ని ఢిల్లీ జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ అద్వాని ప్రవేశపెట్టారు. ఈ సవరణను అందులో చేర్చడానికి ఆయన అంగీకరించారు.

బ్యాలట్ పత్రాలు : శ్రీ మధోక్ సూచన

బ్యాలట్ పత్రాలపై ముద్రలువేసే పద్ధతిని రద్దుచేయాలని, దానిస్థానే బ్యాలట్ పత్రాలను "పంచ్" (రంధ్రాలు చేయడం) చేసేపద్ధతిని ఓటర్లకు తెలపాలని జనసంఘ్ నాయకుడు శ్రీ బలరాజ్ మధోక్ ఇక్కడొక బహిరంగసభలో మాట్లాడుతూ కోరారు.

హుజూరాబాద్ సమితిలో అభివృద్ధి కార్యక్రమాలు

హుజూరాబాద్, జులై 5— కరీంనగరం జిల్లా హుజూరాబాద్ పంచాయతి సమితిస్థాయి సంప్రదింపుల సమావేశం ప్రెసిడెంటు శ్రీ పి. జనార్దనరెడ్డి అధ్యక్షతన మొన్న జరిగినది.

కూరగాయల విత్తనాలను రైతులకు పంపిణీ చేయడానికి రు. 750 లు, కొబ్బరి మొక్కలను పంపిణీ చేయడానికి అయిదు వేల రూపాయలను, ప్రతిమొక్కల ప్రదర్శన క్షేత్రాలను నెలకొల్పడానికి వెయ్యి రూపాయలను మంజూరు చేశారు.

అధిక దిగుబడినిచ్చే వరివంగడాల ప్రదర్శనకు రు. 1 200 లు, అరు వందల కోడి పిల్లలకోసం రు. 1,500 లు. ఎలక్ట్రిక్ దిపికర్ తెప్పించడానికి మూడు వందల రూపాయలను కూడా వీరు మంజూరు చేశారు.

"పట్టణ ఆస్తులపై పరిమితి విధింపు" దర్యాప్తు సంఘం

శ్రీకాకుళం, జులై 5— పట్టణ ఆస్తులపై పరిమితి విధింపుకు సంబంధించిన కమిటీ సభ్యుల సమావేశం ఈ నెల జనవరి తేదీ నుంచి ఎడవ తేదీ వరకు ఇక్కడ జిల్లా కలెక్టరు కార్యాలయంలో జరుగుతుంది. తర్వాత ఈ కమిటీ సభ్యులు విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, కర్నూలు పట్టణాలలో సమావేశమవుతారు. శ్రీకాకుళంలో జరిగే సమావేశంలో కమిటీ సభ్యులు శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాలలోని ప్రజలు, సంస్థల ప్రతినిధులు చెప్పే సాక్ష్యాలను, వారి అభిప్రాయాలను సేకరిస్తారు.

శాంతి-భద్రతల పరిరక్షణకు కృషి

హోం మంత్రి శ్రీ జలగం వెంగళరావు విజ్ఞప్తి

కడప, జులై 5— రాష్ట్ర హోం శాఖ మంత్రి శ్రీ జలగం వెంగళరావు కడప జిల్లాలో రెండు రోజులు పర్యటించడానికి మొన్న కర్నూలునుంచి ఇక్కడికి వచ్చారు. ఆయనకు జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. వి. గిరి, పోలీసు సూపరింటెండెంటు మేజర్ ఎస్. కె. విశ్వనాథ్ రవిరర జిల్లాఅధికారులు, అనధికారులు, శాసనసభ్యులు స్వాగతం ఇచ్చారు. హోంమంత్రి శ్రీ వెంగళరావు పెద్దవసుపుల అమ్మలమడుగు, తంగేడువల్లి, చింతలజూటూరు, చెర్నూరు, పులివెందుల ప్రాంతాలను సందర్శించి, ఆ ప్రాంతాలలో జరిగిన బహిరంగసభలలో ప్రసంగించారు.

రాష్ట్ర హోం మంత్రి శ్రీ జలగం వెంగళరావు కడపజిల్లాలో శాంతి-భద్రతల గురించి ప్రస్తావించి జిల్లాలో నేరాల పెరుగుదలపట్ల ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొనడానికి ప్రతివ్యక్తి కృషి చేయవలసిన అవసరం వున్నదన్నారు.

గ్రామాలలోని వర్గాల మధ్య వర్గాలు, కులాలు తలెత్తకుండా పుంచేందుకు వీలుగా వారిమధ్య సమ్మిళితమైత్రి సంబంధాలు, సంప్రీతిభావం పెంపొందేటట్లు దూరదృష్టి, పంచాయతీ సమితుల అధ్యక్షులకు సూచించారు. శాంతి-భద్రతల పరిరక్షణకు అధికారులు తీసుకునే చర్యలకు దోహదంచేయాలని వారిని కోరారు. తగ్గాడాలు వున్న గ్రామాలలో శాంతివాతావరణం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

సంఘ విద్రోహుల కార్యకలాపాలు, కొనసాగుతుంటే గట్టిచర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు.

శాంతి-భద్రతలకు భంగకరంగా వ్యవహరించే వారిపై కఠినచర్యలు తీసుకొనడానికి ప్రభుత్వం వెనుకాడదని హోం మంత్రి శ్రీ వెంగళరావు స్పష్టం చేశారు.

ప్రసిద్ధ పారిశ్రామికవేత్త, విశ్వహిందు పరిషత్తు అధ్యక్షులు శ్రీ జి. డి. సోమానీ జులై నెలాఖరు తేదీన మాట్లాడుతూ, మొత్తం దేశంలో పాఠశాలలలో, కళాశాలలలో మత విద్యను ప్రవేశపెట్టాలని కేంద్రాన్ని కోరినట్టు బెంగుళూరు వార్త.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసులు

జాన్ పాండర్డు అన్ సర్వీసబుల్ గన్నీ సంచులలో పాకీ చేయబడిన 250 మె. టన్నుల (సుమారు) అన్ సర్వీసబుల్ గన్నీ బరువు సిమెంట్ డిస్పోజ్ చేయుటకు సెక్రటరీ, మిలిటరీ ఆఫ్ డిఫెన్సు వారి తరపున టెండర్ నం. ఇంజినీర్ బి/ఆర్ నెం. 2AFAP తారీఖు 8-7-1971 తేదీ ఉ॥ గం. 10.00 కు సికింద్రాబాద్ త్రిముల్గెరి మిలిటరీ స్టేషన్‌గా వర్ణమన్న అంతస్తుల బిల్డింగ్ నం. ఇ/71 వద్ద వేలము వేయబడును. అమ్మకపు నిబంధనలు, షరతులు అపీసు పనిచేయు వేళలలో తెలుసుకోవచ్చును.

davp 683(3వ0)/71

తంతి తపాల శాఖ

అమ్మంపెట్టువద్ద హెచ్. ఏ. ఓ. అండ్ పి. టెం, క్వార్టర్లు నిర్మించు నిమిత్తగాను పెంచడ్డు తీసుకొనుటకు మరియు తెరచుటకు తేదీ 16.6.71 నుంచి 14.7.71 తేదీ వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ డివిజన్ (ఏకటి) 3-1-847, బంకట్‌పురా, హైదరాబాద్-27 వారి చే పొడిగింపడమైనది. టెండర్లు 14-7-71 తేదీ మధ్యాహ్నం గం. 3-00 ల వరకు తీసుకోండి అదేరోజు మధ్యాహ్నము గం. 3.30 లకు తెరవబడును. ఎస్టిమేటు విలువ రు. 2,70,654/-.

టెండరు ఫారములు 14.7.71 తేదీ వరకు లభించును. ప్రతి దానికి రు. 15/లు చెల్లించాలి. ఇతర వివరములకు 30.6.71 తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవచ్చును. Davp 710 250) 71

మినిస్టరీ ఆఫ్ డిఫెన్స్

చీఫ్ రెసిడెంట్ ఇన్‌స్పెక్టరు, డి టి డి & పి (Air), C/o హెచ్. కోరాపుట్ డివిజన్, సునాబేడా-2 (ఒరిస్సా) ఆఫీసులో శాశ్వతిక ఒక స్టెనో గ్రాఫర్ ఉద్యోగమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగము షెడ్యూలుజాతి అభ్యర్థులకు రిజర్వు చేయబడినది. షెడ్యూల్డు జాతుల అభ్యర్థులకు 5 సంవత్సరములు మరియు భారత దేశములో పూర్వపు పోర్చుగీసు టెరిటరీస్ అయిన గోవా, దామన్ మరియు దయూ వినాసితులకు 3 సంవత్సరములు గరిష్ఠ వయోపరిమితిలో సడలింపులుండును. పైన అయిన అభ్యర్థులు భారతదేశములో ఎక్కడికైనను మరియు పీల్డు సర్వీసులకు ట్రాన్స్‌ఫర్ చేయబడవచ్చును.

అర్హతలు :- షార్టుహాండ్‌లో నిమిషమునకు 100 మాటలు, టైపింగులో నిమిషమునకు 40 మాటలు స్పీడుతో మెట్రిక్ లేదా సమానమైనది. జీతము : రు. 130-5.160-8-200-EB-8-256-E B-8-280-10-300 పయస్సు 18-24 సంవత్సరములు.

దరఖాస్తులో 1. పేరు మరియు చిరునామా 2. పుట్టిన తేదీ మరియు ప్రదేశము 3. జాతీయత 4. ఉద్యోగము చేయదున్నారా/చేయచున్నారో యజమాని పేరు, ఎంత కాలము నుండి చేయుచున్నది. పొందుతున్న జీతము, అలవెన్సు. 5. ట్రైనింగ్ మరియు అనుభవము తెలియపరుస్తూ 6. షెడ్యూల్డు జాతి సర్టిఫికెట్ మరియు సర్టిఫికెట్లు కాపీలు జతపరచి చీఫ్ రెసిడెంట్ ఇన్‌స్పెక్టర్, డిటిడి&పి (Air), C/O హెచ్. కోరాపుట్ డివిజన్, సునాబేడా-2 (ఒరిస్సా) వారికి 24-7-71 లోపల చేయునట్లు పంపాలి. సర్వీసులో వున్నవారు ప్రోబేషనల్ ద్వారా దరఖాస్తులు చేయాలి.

davp 684 (7)/71.

రాష్ట్రపతి, గవర్నర్లకు ప్రత్యేక పతాకాలు రద్దు

జాతీయ పతాకాన్నే ఉపయోగించాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించినదట

లక్నో, జులై 4—

రాష్ట్రపతి భవనంపైన, రాజభవనాలపైన ఇప్పటివరకు ప్రత్యేక పతాకాలనే ఎగురవేస్తున్నారు. అయితే, ఈ పద్ధతికి రానున్న ఆగస్టు 15 నుంచి స్వస్తిచెప్పి భారత జాతీయ పతాకాన్నే ఎగురవేస్తారు.

భారతదేశ ప్రథమ పౌరుడు(రాష్ట్రపతి)తో సహా ప్రతి వ్యక్తి జాతీయ పతాకాన్ని ఉపయోగించడంలో వాంఛనీయతను ప్రభుత్వం చాలాకాలం నుంచి పరిశీలిస్తున్నది.

కేంద్ర మంత్రివర్గం ఈ మేరకు నిర్ణయం గైకొన్నది.

చాలా దేశాలలో ప్రెసిడెంట్ జాతీయ పతాకాన్ని ఉపయోగిస్తారు.

ఇండియాలో ప్రత్యేక పతాకాలు, నుద్రజను వాడడం బ్రిటిషు పరిపాలననుంచి సంక్రమించిన ఆదారం.

లెజిస్లేచర్ పార్టీకి బీహార్ పి.ఎస్.పి. ఆదేశం

పి. వి. డి. తో సంబంధాలు త్రెంచివేసుకొనాలని

పాట్నా, జులై 4— బీహార్‌లో అధికార వరమైన ప్రోగ్రెసివ్ డెమాక్రటిక్ కూటమి అన్ని సంబంధాలను తెగత్రెంపులు చేసుకొని, స్వతంత్ర పక్షంగా వ్యవహరించవలసిందని బీహార్ ప్రజాసోషలిస్టు పార్టీ కార్యవర్గం తన లెజిస్లేచర్ పార్టీని ఆదేశించింది.

మునిసిపలి ఉద్యోగుల జీతాలను పెంచే విషయమై పుదుచ్చేరి ప్రభుత్వం త్వరలోనే తన నిర్ణయాన్ని ప్రకటించనున్నట్లు కరైకాల్ వార్త.

రాజమండ్రి వాణిజ్యమండలి

తీవ్రమైన పోటీలో నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, జులై 5— స్థానిక చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గం పదవులకు ఇటీవల తీవ్రమైన పోటీ జరిగినది.

మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు జరిగిన పోలింగ్‌లో 1,030 మంది సభ్యులకు 933 మంది ఓటింగులో పాల్గొన్నారు.

అధ్యక్షత పదవికి ప్రస్తుత అధ్యక్షులు శ్రీ ఎ.వి.వి. రెడ్డి తమ ఏకైక ప్రత్యర్థిపై 292 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

ఉపాధ్యక్షులుగా శ్రీ బూర్లగడ్డ వెంకటస్వామి, శ్రీ దాలినాయి పెద వెంకట్రాజు గెలుపొందారు.

కార్యదర్శిగా శ్రీ గంపా జనవరాజు లోగడ ఎనిమిది సంవత్సరాలపాటు చాంబరు కార్యదర్శిగా ఎన్నికచేసినవారిని 120 ఓట్ల తేడాతో ఓడించారు.

సహాయ కార్యదర్శి పదవికి అంధ్ర యంగ్‌బర్క్స్ నాయకులు శ్రీ అశోక్ కుమార్ జైన్ మాజీ సహాయ కార్యదర్శిపై మూడు వందల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

కోశాధికారిగా శ్రీ పాదర్తి కృష్ణమూర్తి పోటీ లేకుండా ఎన్నికయారు.

చాంబర్ బిల్డింగ్ ట్రస్టుబోర్డుకు సర్వశ్రీ కూర్మాల విశ్వనాథం, దాసాగు రామమోహనరావు- మల్లూరి రామారావు ఎన్నికయారు.

ట్రస్టీలుగా శ్రీయుతులు బొగంటి విశ్వేశ్వరరావు, గ్రంథి వెంకట సూర్యనారాయణమూర్తి, వడ్లమూరి వెంకటేశ్వర్లు, జట్టు నరసింహమూర్తి, అంకం సూర్యతంద్రరావు, కంటిపూడి సుబ్బారావు, బత్తుల సత్యనారాయణ, యాగం రాంబాబు, ఉప్పలపాటి గంగాధరం గెలుపొందారు.

ఈ సందర్భంగా జరిగిన సర్వసభ్య సమావేశంలో మాజీ అధ్యక్షులు శ్రీయుతులు దేవత రామమోహనరావు, కొప్పూరి నాగిరెడ్డి, ఆవాల వెంకట అప్పారావు, కనకం అప్పలస్వామి, ఆర్. ఎస్. తలం ప్రసంగించారు.

అమెరికాకు వియత్నాంగ్ గెరిల్లాల హామీ

సైన్యాన్ని ఉపసంహరిస్తే ఖైదీలను విడుదల చేస్తామని

టోక్యో, జులై 4— 1971 లో అమెరికన్ సైనికదళాలను ఉత్తర వియత్నాంనుంచి ఉపసంహరించడానికి నిక్సన్ ప్రభుత్వం తేదీని నిర్ణయించినట్లయితే వియత్నాం యుద్ధంలో చిక్కుకొన్న అమెరికన్ సైనికులను, ప్రజలను విడుదల చేయగలమని గెరిల్లా సంస్థ హామీ ఇచ్చింది.

అమెరికన్ సైనిక దళాల ఉపసంహరణ యుద్ధఖైదీల విడుదల ఒకేరోజున ప్రారంభమై, ఒకేరోజున ముగియగలదని శాశ్వతిక విప్లవ ప్రభుత్వం ప్రెసిడెంట్ బుగెన్ హువాథో స్పష్టీకరించాడు.

అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం (జులై నాల్గవతేదీ) సందర్భంగా అమెరికన్ ప్రజలకు ఒక లేఖ వ్రాస్తూ ఆయన ఆలా హామీ ఇచ్చారు.

జపాన్ విమాన ప్రమాదంలో 68 మంది మృతి

టోక్యో, జులై 4— జపాన్ ఆల్ నిప్పాన్ ఎయిర్‌వేస్ కు చెందిన ఒక విమానం నిన్న హాకైడోకు వెడుతూ సూటుమూయమైపోయింది.

అయితే ఆ విమానం నేడు కనిపించినట్టు పోలీసు వర్గాలు తెలియజేసినాయి.

ఆ విమానంలోగల 68 మందికి ఎవరూ పక్షిపంగాలేరని పోలీసులు చెప్పారు.

బషీర్‌హాట్‌లో తుపాకుల అపహరణ

బషీర్‌హాట్, జులై 4— బషీర్‌హాట్ పట్టణంలోను, పోలీసుమేరలలోగల ఇళ్ళలో కడదిన సోమ, మంగళవారాలలో సత్ప్రయత్నాలు జరిపిన దుండగులు తుపాకులను అపహరించుకొని పోయినట్టు బషీర్ హాట్ పోలీసుస్టేషన్ ఆఫీసర్ ఇన్‌చార్జి నేడు తెలియచేశారు.

కడపలోని కుష్ఠురోగుల బిడ్డలకు స్కూలు అడ్మిషన్లు

కడప, జులై 5— ఆరోగ్యవంతులుగా వుండే కుష్ఠు రోగుల బిడ్డల పోషణ కోసం ఇక్కడ ఏర్పాటైన ప్రాంతీయ కేంద్రంలో వున్న 60 మంది పిల్లలు పాఠశాలలకు వెళ్ళి చదువుకొనే అవకాశాలు లేని కారణాన వారి తల్లిదండ్రులు ఆందోళనచెందుతున్నారు.

కడప జిల్లాలోని అన్ని స్కూళ్ళను వేసవి సెలవుల అనంతరం కడపిన నెల 12 వ తేదీన తెరిచారు. ఇక్కడి రీజనల్ సెంటర్‌లోవున్న 50 మంది కుష్ఠురోగుల పిల్లలకు ఏ స్కూలులోను ప్రవేశంతడానికి అవకాశం లభించలేదు. వీరి తలిదండ్రులు ఇక్కడ తమ్ముమియపేటలో నివసిస్తున్నారు.

కేంద్రంలోని కుష్ఠురోగుల పిల్లలను స్కూలులో చేర్చుకొనడానికి స్థానికులు అభ్యంతరం తెలుపడమే కాక, వారిని చేర్చుకుంటే తమ పిల్లలను బడికి పంపడం జరగదని బెదిరిస్తున్నట్టు, తాను నిస్సహాయ స్థితిలో వున్నట్టు పంచాయతీ సమితి ఎలిమెంటరీ స్కూలు ప్రధానోపాధ్యాయుడు రీజనల్ సెంటర్ సూపరింటెండెంటుకు చెప్పినట్టు తెలుస్తున్నది. ఈ విషయాన్ని సెంటర్ సూపరింటెండెంటు జిల్లా అధికారులకు తెలియచేశారు.

బుచ్చిరెడ్డిపాలెం : ఇన్కంపన్నులో హరిజన దినోత్సవం

మొన్న జరిగినది. సభకు సమితి వైస్ ప్రెసిడెంటు శ్రీ పోలంరెడ్డి చెంచురామిరెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ సి. ఎస్. ఆర్. ఆంజనేయులు, పౌరసంబంధ శాఖాధికారి శ్రీ ఎం. రామమూర్తి, గ్రామస్థాయి కార్యకర్త శ్రీ జయదేవదానం హరిజన దినప్రాముఖ్యత గూర్చి ప్రసంగించారు. ముఖ్య వక్త శ్రీమతి పరిమళ, గ్రామసేవికకుమారి లక్ష్మీకాంతమ్మ ఆరోగ్యవంతులైన శిశువులను, శుభ్రమైన గృహాలను ఎన్నికచేశారు.

2 కోట్ల ఎకరాల నాగుకు బృహత్ పథకం

గంగానదిని కావేరితో అనుసంధించేందుకు కేంద్రం సర్వే

పూనా, జులై 4—

కావేరి నదితో గంగానదిని కలిపేందుకుగాను ఐక్యరాజ్య సమితి నిపుణుల సహాయంతో సర్వే జరిపించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు కేంద్ర ప్రణాళికాశాఖ సహాయ మంత్రి శ్రీ మోహన్ ధారియా నేడిక్కడ చెప్పారు.

సర్వే జరపడానికి ప్రణాళికా సంఘం నుంచి అనుమతి లభించినదని. ఈ కార్యక్రమాన్ని కేంద్ర జలవిద్యుత్ మంత్రిత్వ శాఖకు అప్పగించడం జరిగినదని శ్రీ ధారియా పత్రికలవారికి తెలియజేశారు.

దూ, జల వనరులకు సంబంధించి, వివిధ జల మార్గాలకు సంబంధించిన సమాచార సేకరణ ఈ సర్వేలో భాగం. 1500 మైళ్ళ వాటర్ గ్రిడ్ (బృహత్ నిర్మాణం) పొడవున వుండే జలమార్గాలు, జలాశయాలు, కొండలు పీఠభూములకు సంబంధించిన అనేక అంశాలను ఈ సర్వే పరిశీలనకి తీసుకుంటుంది.

ఈ బృహత్ అనుసంధాన పథకంవల్ల ఎన్ని ప్రాంతాలు, ఎన్ని రాష్ట్రాలు లాభించగలవో తనకు తెలియదని శ్రీ ధారియా అన్నారు. అయితే, పథకం అమలులోకి వచ్చిన తరువాత రెండు కోట్ల ఎకరాలు నాగులోకి రాగలదని ఉజ్జాయింపుగా అంచనా వేస్తున్నట్టు ఆయన తెలిపారు.

విజయవాడలో సిటీబస్సుల డీ

పలువురికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జులై 4— నేటి సాయంత్రం 6.15 గంటలకు ఇక్కడ బెజవాడ కంపెనీ పరిధిలో రెండు సిటీబస్సులు ఢీకొనగా రెండు బస్సులలో వి చాలామందికి బలమైన దెబ్బలు తగిలాయి.

విజయవాడ నుంచి బయలుదేరిన ఏకవ నంబరు బస్సు, పటమట మీదుగా వస్తున్న పదవ నంబరు బస్సు వేగంగా వస్తూండగా ఢీకొని ఈ ప్రమాదం జరిగింది.

బస్సులో కొందరికి కళ్ళుపోయినాయి. మరికొందరికి ఎముకలు విరిగినాయని తెలుస్తున్నది.

ఒక బస్సులో ఓవర్‌లోడ్ వున్నందువల్ల గాయపడినవారి సంఖ్య అధికంగా వుండవచ్చునని అనుకొంటున్నారు.

సిటీబస్సుల వేగానికి అదుపు లేకుండా పోతున్నందుకు, అధికారులనిర్లక్ష్యానికు ప్రజలు ఆందోళన పడుతున్నారు.

కేరళ మంత్రివర్గానికి సీ. ఎస్. పీ మద్దతు

తిరువనంతపురం, జులై 4— రెండు సోషలిస్టు పార్టీలు విలీనమైన తరువాత మొదటి కేరళ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించిన మంత్రివర్గాన్ని సమర్థించడానికి అనుమతించవలసిందిగా కేరళ ప్రజాసోషలిస్టు పార్టీ అధిష్ఠానవర్గాన్ని కోరింది.

ప్రముఖ చిత్రకారుడు శ్రీ అరసవల్లి విశ్వేశ్వరరావు మృతి

బందరు, జులై 4— ప్రసిద్ధ చిత్రకారుడు, విమర్శకుడు శ్రీ అరసవల్లి విశ్వేశ్వరరావు (61) నేటి తెల్లవారు హఠాత్తుగా మరణించారు.

శ్రీ ఇట్నూరి కృష్ణారావు గారి అభిప్రాయాలకు అనుగుణ్యంగా "కృష్ణాపత్రిక"లో శ్రీ అరసవల్లి విశ్వేశ్వరరావు చిత్రాలు గీశారు. ఆయనపట్ల చిత్రలేఖనం నేర్చుకున్న చాలామంది యువకులు చిత్రకళలో కళాదర్శకత్వం వహిస్తున్నారు.

బందరులో రోల్డ్‌గోల్డు నగల డిజైనుపని ఆయనపరిజ్ఞానం లభివృద్ధికి తోడ్పడ్డారు. బంగారు ఆభరణములపై నగిషీ చిత్రాలు చిత్రించి ఇతర రాష్ట్రాలకు పంపించారు.

చిత్రలేఖనంలో శ్రీ అడివి బాపిరాజు ప్రశంసలు పొందిన శ్రీ విశ్వేశ్వరరావు ఆంధ్రదేశంలోనేగాక ఇతర రాష్ట్రాలలో కూడా కీర్తిని సంపాదించుకున్నారు.

ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ముగ్గురు కుమారులు వున్నారు.

కృష్ణాజిల్లా పౌర హక్కుల మహాసభ

ఆహ్వాన సంఘం ఏర్పాటు

విజయవాడ, జులై 4— కృష్ణాజిల్లా పౌర హక్కుల మహాసభను విజయవాడలో జరిపే నిమిత్తం న్యాయవాది శ్రీ వావిలాల కృష్ణశాస్త్రి అధ్యక్షులుగా. స్థానిక కళాశాల ఆర్ట్స్ కళాశాల అధిపతి శ్రీ సి.ఎస్. నరసింహం గౌరవ కార్యదర్శిగా, శ్రీ ఎస్. కె. మూర్తి కన్వీనర్‌గా 11 మంది సభ్యులతో ఆహ్వాన సంఘం ఏర్పడింది.

ఈ సంఘం నేడొక ప్రకటనచేస్తూ, పి. డి. చట్టంవల్ల పౌరహక్కులు ధ్వంసం అయే అవకాశాలు వున్నాయని, పౌర హక్కులను రక్షించుకోవడం అవసరమని తెలిపింది.

మహాసభను ఆగస్టు నెలలో జరపనుద్దేశించినట్లు సీపీ ప్రకటించారు.

మహాసభకు శ్రీయుతులు శ్రీశ్రీ, ఎన్.వి. ఎల్. నరసింహం, త్వాలాముఖి, పి.విశ్వేశ్వర్ లను, ఇతర మేధావులను ఆహ్వానించాలని ఆహ్వాన సంఘం నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ (రహదారులు మరియు భవనములు)

టెలిగ్రాంస్ : మూవర్స్ టెలిఫోన్ నెం 20328

చిన్న టెండరు నోటీసు

నెం. 15/71-72. తేది 29-6-71.

నీలూపేసిన టెండర్లు "లంప్‌సమ్" కంట్రాక్టువద్దతిపై గుంటూరు రహదారులు, భవనముల శాఖ, జాతీయ రహదారి సర్కిలు, సూపరింటెండింగు యింజనీరువారిచే యీ దిగువ సుదహరించిన పనులకు, వాటి కెదురుగా సూచించిన ప్రకారము రిజిష్టరు అయిన కంట్రాక్టర్లనుండి 12-8-71 తేది మధ్యాహ్నము 3 గంటలకు గుంటూరులోని వారి ఆఫీసువద్ద తీసికొనబడును.

టెండరు షెడ్యూలు కొరువారు తాము నివిలు పనులకు సరియగు తరగతిలో కంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు ప్రజాపనుల శాఖలో రిజిష్టరు అయినట్లు దాఖలా చూపవలెను. కంపెనీ కంట్రాక్టర్లు వారియొక్క ఘనతను, యీ దిగువ పనులలో అనుభవమును దృవపరచుచు సూపరింటెండింగు యింజనీరు వారికి సంతృప్తికరమైన దాఖలా చూపవలెను.

వ. నెం.	పనిపేరు	పనికి సంబంధించిన జాతీయ రహదారి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు	టెండరు షెడ్యూలు ఖరీదు అమ్మకపువన్నుతో సహా రు. పై	ధరావతు సొమ్ము రు. పై	పని పూర్తి చేయు కాలము	టెండరు పెట్టుటకు అర్హత కలిగిన కంట్రాక్టరు తరగతి
1	2	3	4	5	6	7
1.	మద్రాసు-కలకత్తా జాతీయ రహదారి 5 కిమీ 191.93 (మైలు. 81/7+526) నందుగల వంతెన పునర్నిర్మాణము (నల్గవ పిలుపు)	ఒంగోలు	రూ. పై 51.50	రూ. పై 3130/-	నాలుగు నెలలు	మూడవ తరగతి మరియు పై తరగతులు

టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులు 31-7-71 తేదీ సాయంత్రం 5 గంటలలోగా సూపరింటెండింగు యింజనీరు, జాతీయ రహదారి సర్కిలు (రహదారులు, భవనములు), గుంటూరు-4 వారికి చేరవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు వాల్గవ కాలములో సూచించిన విధముగ ఆయా పనులకు సంబంధించిన మూడవ కాలములో సూచించిన ఎగ్జిక్యూటివ్ యింజనీరు (రహదారి, భవనములు) జాతీయ రహదారి డివిజను వారి పాకాకు "111 other Remittances" పద్దునకు జమచేసిన చలానామాత్రము జత చేయవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు ఏ పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

టెండరు షెడ్యూలు పై సుదహరించిన సూపరింటెండింగ్ యింజనీరువారి కార్యాలయములో తేదీ 3-8-71 నుండి 7-8-71 వరకు కార్యాలయము పనిచేయు కాలములో పొందవలెను. పోస్టుద్వారా షెడ్యూలు పంపబడదు.

(సం) టి. శ్రీనివాసమొదలి,
సూపరింటెండింగు యింజనీరు,
జాతీయ రహదారి సర్కిలు, గుంటూరు-4.

కర్నూలులో కొత్తగా మరొక సర్వ సమృద్ధమైన కళాశాల

పదిహేనురోజులలో నెలకొల్పడానికి ప్రభుత్వం సమ్మతించినట్లు సమితి అధ్యక్షుని ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కర్నూలు, జులై 5—

కర్నూలు నాయుగు లక్షల రూపాయలు ఇవ్వడానికి సమ్మతించగా, ఇక్కడి సర్వ సదుపాయాలుగల సైన్స్, ఆర్ట్స్ కాలేజి పదిహేను రోజులలో ఏర్పరచడానికి ప్రభుత్వం అంగీకరించిందని కర్నూలు సమితి ప్రెసిడెంటు శ్రీ ఎస్. రఘురామిరెడ్డి చెప్పారు.

హైదరాబాదుకు వెళ్లిన ప్రతినిధివరానికి అయిన నాయకత్వం వహించారు.

ఈ ప్రతినిధి వర్గం కమిటీకి శ్రీ పెద్దరాదా కృష్ణమూర్తి అధ్యక్షులు, సభ్యులు శ్రీ జి. ఎర్రయ్య, జి. పుల్లారెడ్డి సభ్యులు. ఈ ప్రతినిధి వర్గం రాష్ట్ర ఆర్థిక మంత్రిని కలుసుకొంది. ఇక్కడ సర్వ సదుపాయాలు గల కళాశాలను ప్రభుత్వం నెలకొల్పవలసిన అవసరాలను తెలియజేశారు.

అక్కడ కాలేజీలలో సీటు రేక చాలమంది విద్యార్థులు చుట్టుప్రక్కల గ్రామాలకు వెడుతున్నారు. స్థానిక ఉస్మానియా కళాశాల దొంగపేరులను అధికంగా వసూలుచేస్తున్నది. చెల్లించలేనివారు అవస్థలు పడుతున్నారు. కొత్త కళాశాల ఏర్పడిన తదుపరి కూడా మరొక కాలేజీని ఏర్పాటుచేయవలసిన అవసరత వున్నది.

వైద్యులకు మానవతా దృష్టి

అవసరమని కృష్ణాజిల్లా కలెక్టర్ ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఇందిరు, జులై 5— వైద్య వృత్తి ఉదాత్తమైనదని, ఏ సంగతినైనా పరిశీలించబోయే ముందు మానవతాదృష్టితో చూడాలని కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ సి. ఎస్. కొత్త మొన్న ఇక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులకు హితవు చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న వైద్యులు తమ వృత్తిపట్ల విశ్వాసంతో వ్యవహరిస్తే మంచి గౌరవం. ఎదుటవారికి లభిస్తుందని ఇందువల్ల ముందు ముందు ప్రయోజనం నిస్తుందని కూడా ఆయన అన్నారు.

పెద్దఅవుపులపల్లి గ్రామం ప్రజలకు ప్రయోజనకరమైన నేత్ర వైద్య శిబిరాన్ని నెలకొల్పవలసిందని పెదఅవుపులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నాగరాజును కలెక్టర్ అడిగినట్లు.

శిబిరం నిర్వహణకు తగిన నిధులు ఇవ్వగలమని హామీఇచ్చారు. కుటుంబనియంత్రణ ఆపరేషన్ విషయంలో 1970—71 సంవత్సరం లక్ష్యాన్ని సాధించినందుకు జిల్లా వైద్యశాఖాధికారిని ప్రశంసించారు.

జిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎల్. చంద్రశేఖరరావు కృష్ణాజిల్లాలో జరిగిన కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను వివరించారు.

బంగ్లాదేశ్ సమస్యపై కాకినాడలో సదస్సు

కాకినాడ, జులై 5— ఇండియాలో స్థిరపడడానికి వచ్చిన బంగ్లాదేశ్ శరణార్థులకు సంపూర్ణమైన సహాయం చేయాలని "బంగ్లాదేశ్ ప్రజల పక్షపాత పరిరక్షణ" అన్న అంశంపై జరిగిన గోష్ఠిలో పలువురు పేర్కొన్నారు.

ఈ గోష్ఠిని విటిఎస్ ఇన్‌ఫర్‌మేషన్ సెంటర్ ఏర్పాటు చేసింది.

వర్గీకృత ప్రకటనలు

టెండరు నోటీసు

కోడూరు గ్రామ పంచాయతీ

Roc No: 101/71, A 2-
Dated 1-7-71

దివి తాలూకా కోడూరు గ్రామ పంచాయతీకి ఈ దిగువ కొలతలు గల R C C. మిషన్ వేడ్ పైపుల సప్లయికి దా. 7.1971 నాటి శుక్రవారం సాయంత్రం 3 గంటల వరకు సీల్డు టెండర్లు సమర్పించుకొనవచ్చును. అదేరోజు 3.30 గంటలకు కార్యనిర్వహణాధికారి చే తెరవబడును. వివరములు ఆఫీసు పనివేళలయందు తెలుసుకొనవచ్చు.

1. 1'-0" dr × 8'-0" గలవి 20 తూములు. కాలర్లు 10
2. 0-9" dr × 6'-0" గలవి 30 తూములు. కాలర్లు 15

} Office Delivery

కోడూరు. (సం) పి. వెంకట రమణయ్య, 1.7.71. కార్యనిర్వహణాధికారి

కావలెను

రాజా వానిరెడ్డి వెంకటాద్రినాయుడు కాలేజీ ధరణికోట - అమరావతి

గుంటూరుజిల్లా (ఆం ప్ర)

దిగువ తెలియపర్చబడిన ఉద్యోగములకు అయా సబ్జెక్టులలో వర్గు లేదా సెకండ్ క్లాసు (50%) పోస్టు గ్రాడ్యుయేట్లనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఇంగ్లీషు లెక్చరర్, ఫిజిక్స్, కెమిస్ట్రీ,★ బోటనీ, జూలాజీ ఎకనామిక్స్, పొలిటిక్సులో జూనియర్ లెక్చరర్లు మరియు లైబ్రేరియన్.

★ఫిజికల్ కెమిస్ట్రీ కలిగివున్న అభ్యర్థుల విషయము మాత్రమే పరిశీలింపబడును.

* పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ కలిగివున్న అభ్యర్థుల విషయము మాత్రమే పరిశీలింపబడును.

వయస్సు అర్హతలు, అనుభవము వగైరాలు తెలుపుతూవున్న దరఖాస్తులు దిగువ సంతకముదారునికి 17—7—71 తేదీవరకు తీసుకోబడి సంతరఖాస్తు కాపీలు రిజిస్ట్రారు, ఆంధ్ర యూనివర్సిటీ లాలేజి మరియు జిల్లా విద్యాశాఖాధికారి, గుంటూరు వారికి పంపాలి.

సెక్రటరీ,
ఆర్. వి. వి. ఎస్. కాలేజీ కమిటీ.

చిట్యాల్‌లో పాల శీతలీకరణ కేంద్రానికి వ్యవసాయ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం.

విశాఖలో ఇళ్ళ స్థలాలు

కొత్తగా 1700 ఎకరాలు టౌన్ ప్లానింగ్ ట్రస్టు సేకరించగలదని చైర్మన్ రంగారెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్టణం, జులై 5—

విశాఖపట్టణంలో గృహనిర్మాణాలకు మున్సిపల్ పరిహద్దులలోనే 1700 ఎకరాల స్థలాన్ని టౌన్‌ప్లానింగ్ ట్రస్టు సేకరించనున్నట్టు చైర్మన్ శ్రీ జి. రంగారెడ్డి నిన్న ప్రకటించారు.

ఇందుకోసం ఇప్పటికే 530 ఎకరాల విలువైన స్థలాన్ని సేకరించారు.

1962 లో ఏర్పడిన ట్రస్టు ఇంతవ్యయానికి రూపాయలు విడుదలచేసి స్థలాన్ని సేకరించిందని అయన వివరించారు.

25 లక్షం రూపాయల వ్యయంతో ఇప్పటికి 105 స్వల్పాదాయ వర్గాల గృహాలు, 55 మధ్యతరగతి ఆదాయ వర్గాల ఇళ్ళను కట్టించినట్టు ట్రస్టు చైర్మన్ చెప్పారు.

47 స్వల్పాదాయవర్గాల ఇళ్ళు, 18 మధ్యతరగతి ఆదాయవర్గాల ఇళ్ల నిర్మాణంలో వున్నాయని శ్రీ రంగారెడ్డి పేర్కొన్నారు.

అంతే కాకుండా ఒర్మా నిర్వాసితులకు మూడున్నర లక్షల రూపాయల వ్యయంతో ఇళ్ళు నిర్మాణంలో వున్నాయని అన్నారు.

75 లక్షల రూపాయలతో 12 లేఅవుట్స్ సిద్ధమవగా ఇళ్ళ ప్లాట్స్ ఇప్పటివే నట్టు తెలియజేశారు.

220 ఎకరాల సేకరణ హరిజనులు, బలహీన వర్గాలకు కేటాయించారని అన్నారు.

25 లక్షల రూపాయల వ్యయంతో 1065 ఎకరాల మేరకు రెండ్రాం మరికొంతమంది నిర్మాణాలకు ఎకరాన్ని ప్రభుత్వానికిసమర్పించిన నట్టు, వలదాబోయ సేకరణకు సాధారణ ఎకరాలు క్రింద స్థలాన్ని సేకరించుతున్నట్టు ఆయన చెప్పారు.

ఖనిజాల పర్వే సిబ్బంది, గెజిటెడ్ ఆఫీసర్లు, రంగితపాలాశాఖ ఉద్యోగులు, ఆంధ్రా బ్యాంకు ఉద్యోగులకు, హైస్కూలుకు, డిస్పెన్సరీకి, ఎల్. ఐ. సి. డివిజనల్ ఆఫీసుకు, ఆఫీసు సిబ్బందికి నివేశన స్థలాలు ఇవ్వడానికి ట్రస్టు అంగీకరించిందని వెలిబుచ్చారు.

రాజా రామమోహనరాయ్ రోడ్డులో మార్కెట్ రెండు ప్రాథమిక పాఠశాలలను నెలకొల్పడానికి ట్రస్టు నిర్ణయించిందని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

విశాఖపట్టణ అభివృద్ధికి 63 కోట్ల రూపాయలతో బృహత్ ఎకరాన్ని ట్రస్టు తయారు చేయగా ప్రభుత్వం అమోదించినదని ఆయన చెప్పారు.

ఉసెంబరులో జోనల్ ఉత్సవాలు

ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం ఆధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జులై 5— ఈ సంవత్సరం నవంబర్, డిసెంబర్ నెలలో మండలి ఉత్సవాలు జరుపుటకు ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం కార్యవర్గ సమావేశంలో నిర్ణయించబడినది.

ఈ ఉత్సవాలు అయిదు జిల్లాలలో జరుగుతాయి.

1972 జనవరి నెలలో రాష్ట్ర ఉత్సవాలను నిర్వహించడానికి నిర్ణయించారు.

సమావేశం నేడు ఇక్కడ ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘ అధ్యక్షులు శ్రీ అనగాని భగవంతరావు అధ్యక్షతన జరిగింది.

ప్రపంచ థియేటర్ కాంగ్రెస్ సమావేశాలకు వెళ్లివచ్చిన శ్రీయుతులు ఎ.ఆర్.కృష్ణ, కె.కె రావు, తుమ్మల శ్రీరామమూర్తి విజయవాడ "నాట్యమిత్ర" ఆధ్వర్యాన శ్రీ పండితారాధ్యుల నాగేశ్వరరావు అధ్యక్షతన సన్మానం జరిగింది.

"కన్యాశుల్కం"

సన్మానానంతరం నాట్యమిత్ర ఆధ్వర్యాన శ్రీ వెలిందల్ల హనుమంతరాయ గ్రంథాలయంలో "కన్యాశుల్కం" నాటకాన్ని ప్రదర్శించారు.

శ్రీయుతులు ఎ. ఆర్. కృష్ణ, రవీంద్ర రెడ్డి, డి. రాంగోపాల్, ఉ. హనుమంతరావు, పి. వి. నాయుడు, దైప్లు, డి. సోమేశ్వరరావు, శ్రీహరిమూర్తి, ఎం తంద్ర శేఖరం, పి. జి. ప్రభు, ఆనందమోహన్, రామిరెడ్డి, మల్లికార్జున శ్రీమతులు రాజకుమారి, ఆనందమోహన్ ప్రభృతులు తమ తమ పాత్రలను నిర్వహించారు.

రాజమండ్రిలో మహిళా గ్రంథాలయం

నెలకొల్పే అవకాశం కలదని సంస్థ అధ్యక్షుని వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, జులై 5— తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ కె. వి. కొండలరావును మొన్న స్థానిక గౌతమి గ్రంథాలయంలో గ్రంథాలయకమిటీ వారు ఘనంగా సన్మానించారు

ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రముఖ రచయిత్రి శ్రీమతి అద్దేపల్లి దివికానందదేవి అధ్యక్షత వహిస్తూ గ్రంథాలయాలలో ఎక్కువ కథలు పెంపొందించడానికి గ్రంథాలయోద్యోగులు కృషి చేయవలెనని అన్నారు.

గౌతమి గ్రంథాలయం కార్యదర్శి శ్రీ మహీధర జగన్మోహనరావు తొలుత స్వాగతం పలికారు.

సభలో శ్రీ వసిం నాగేశ్వరరావు, శ్రీ పివిఎల్ శాస్త్రులు ప్రసంగించారు.

శ్రీ కొండలరావు తమ కృతజ్ఞతలను తెల్పుతూ రాజమండ్రిలో గ్రంథాలయ సంస్థ సొంత భవనాన్ని త్వరలోనే చేపట్టగలరని, రాజమండ్రిలో మహిళా గ్రంథాలయాన్ని నెలకొల్పే అవకాశం వున్నదని అన్నారు.

శ్రీ వేరం రామస్వామి వందన సమర్పణం చేశారు.

ఇందుపల్లి : కృష్ణా జిల్లా, ఇందుపల్లి ప్రాథమిక పాఠశాల సహోపాధ్యాయులు శ్రీ వి. ధర్మయ్య రిటైరయిన సందర్భంగా ఆయనకు వీడ్కోలు, సన్మానసభ జరిగినది. శ్రీ ధర్మయ్యను పాఠశాల ఉపాధ్యాయులు మూతినవత్తిలంగా జరుపుకరించి సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ కొగంటి జగన్నాథరావు వందన సమర్పణతో సభ ముగిసినది.

'బ్రహ్మానందరెడ్డి నగరం'

గర్నెపూడిలో హరిజన కాలనీకి శంకుస్థాపన

పిఠాపురం, జులై 5— గుంటూరు జిల్లా పిఠాపురం పంచాయతీ సమితికి చెందిన గర్నెపూడిలో "బ్రహ్మానందరెడ్డి నగరం" హరిజన కాలనీకి ఇటీవల సమితి అధ్యక్షులు శ్రీ వొద్దుల కోటిరెడ్డి శంకుస్థాపన చేశారు.

శ్రీ వొద్దుల కోటిరెడ్డి సభకు అధ్యక్షత వహిస్తూ ఈ కాలనీకి లోగడ 57 ఇండ్లకు స్థలం మంజూరు చేశామని, తిరిగి ఇప్పుడు 82 ఇండ్లకు స్థలం కేటాయించడానికి పంచాయతీలకు ఇవ్వగలమని చెప్పారు.

దు. 52 మేలు కిమ్మట్టిచేసి అదనపు 44 పెంట్ల భూమిని ఇందులో కూడా సేకరించారు.

తమ సమితిలోగల అన్ని గ్రామాలలోను హరిజన, గిరిజన గృహనిర్మాణ పథకాన్ని తాము చేపట్టామని అయన తెలిపారు.

గుంటూరు జిల్లా అదనపు సాంఘిక సంక్షేమ శాఖాధికారి శ్రీ యు. కృష్ణమూర్తి పట్టా ప్రదానోత్సవం జరిపారు.

జిల్లా ఎరిపిత్తు కార్యదర్శి శ్రీ కె అంజనేయులు ఒక్కొక్కరికి పంచదారపాయలను బహూకరించారు.

జిలాసాంఘిక సంక్షేమశాఖాధికారి శ్రీ కె. సాల్మన్ ప్రభుత్వం హరిజన, గిరిజన తాండాలకు చేస్తున్న సౌకర్యాలను వివరించారు.

శ్రీ జంగం బ్రహ్మం వందన సమర్పణతో సభ ముగిసింది.

పంచాయతీలలో పనుల నిర్వహణకు తీవ్రావరోధం

ప్రభుత్వం ఉత్తర్వు కలిగిస్తున్నదని ఆరోపణ

(ఆంధ్రజ్యోతి విలేకరి)

నందిగామ జులై 5— కృష్ణా జిల్లా నందిగామ తాలూకా కొడవటికలు పంచాయతీ సర్పంచ్ శ్రీ వాసిరెడ్డి సాంబశివరావు నేడొక ప్రకటనచేస్తూ ఈ కింది విధంగా తెలియచేశారు :

"పంచాయతీ రాజ్ ఏర్పాటయినప్పటి నుంచి పంచాయతీ సమితులలో అయిదువేల రూపాయల పనులను సమితి సూపర్‌వైజరు చెక్ చేయడమెంటు చేశారు గత రెండు సంవత్సరాల నుంచి సూపర్‌వైజర్ అర్హతనుంచి చెక్ మెజర్‌మెంటు చేసే అర్హతను తొలగించి పరిపత్తు అనిస్తెంటు ఇంజనీరుకు ఇవ్వడం జరిగినది.

"ఈ పద్ధతిలోనే ఒక్క కృష్ణా గోదావరి జిల్లాలకు మాత్రమే వర్తిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లోని మిగతా ఏ జిల్లాలకు ఈ పద్ధతి వర్తించదు.

"ఒక అసిస్టెంటు ఇంజనీరుకు కనీసం అయిదారు పంచాయతీసమితులు వుంటాయి. ఈ సమితులన్నీ తిరిగి మారు రూపాయల పనులు కూడా అసిస్టెంటు ఇంజనీరుగారే చెక్ మెజర్‌మెంటు చేయాలి.

"కొంత పని చేసిన తరువాత ఆయనగారు వచ్చే వరకు ఆ పని ఆపు చేయవలసిందే తిరిగి ఎన్నిరోజులో ఆపు చేయవచ్చు కాని మట్టిపని పీ పిరంగా ఆపాలో అర్థం కావడం లేదు. వర్షం రుతిని కొట్టుకుపోయే అవకాశం కూడా వుంది. ఈ రకంగా ఎన్నో అడ్డంకులు వున్నాయి.

"అందువల్ల అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో కుంటుపడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు ప్రస్తుత ఎన్నికకు స్వస్తిచెప్పి, మిగతా జిల్లాలకు మాదిరిగానే పాతపద్ధతిని ప్రవేశపెట్టి, అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానిదే వున్నది.

"కాబట్టి తేలికగానూ సాగితే అభివృద్ధి కార్యక్రమాలు అమలుజరపడానికి సర్పంచ్‌లు ముందుకు రాకపోవడం వెంటనే ప్రభుత్వం ఆలోచించి పాత పద్ధతిని ప్రవేశపెట్టవలసినదిగా కోరుతున్నాను."

కామారెడ్డిలో ఈవెనింగ్ కాలేజీ ప్రారంభం

కామారెడ్డి, జులై 5— కామారెడ్డిలో ఇటీవల ప్రాధ్యాపాధ్యయన సాయంకాలాలకు విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ హుస్సాంచేయఖాన్ ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

బ్యాటరీలు లేని కమ్యూనిటీ రేడియో సెట్లు

పంచాయతీల అవసరం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నందిగామ, జులై 5— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు పంచాయతీ రాజ్ ప్రవేశపెట్టినప్పుడు కొన్ని పంచాయతీలకు కమ్యూనిటీ రేడియో సెట్లను ఇవ్వడం జరిగినది. ఇప్పటికి దాదాపు 12 సంవత్సరాలు కావస్తున్నది.

ఆ రేడియో సెట్లు అయిదారు సంవత్సరాల కాలంపాటు పని చేశాయి. ఆప్పటి నుంచి ఎక్కువగా చెడిపోవడం, బ్యాటరీలు డిస్చార్జ్ కావడం జరుగుతున్నది. దాదాపు సంవత్సరంనుంచి బ్యాటరీలు ఇవ్వడం కూడా జరగడంలేదు.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి వచ్చి అయిదారు సంవత్సరాలయినా ఇంతవరకు బ్యాటరీ సెట్లను మార్చలేదు.

రేడియో ఇంజనీరుకు వ్రాస్తే, కరెంటు సెట్లు రాగానే ఇస్తామని అయిదారు సంవత్సరాలుగా చెబుతూనే వున్నారు.

పంచాయతీలవద్దనున్న బ్యాటరీ రేడియోలన్నీ మూలపడే వున్నాయి.

హరిజనవాడలకు రేడియోలు పెట్టమని పంచాయతీరాజ్ డిపార్టుమెంటువారి ఉత్తర్వులు వున్నాయి. జిల్లా కలెక్టరు హరిజనవాడలలో రేడియోలు పెట్టడానికి బిల్లులు కూడా ఇచ్చివున్నారు

అయితే, ఇంతవరకు రేడియోలను అయా పంచాయతీలకు ఇవ్వలేదు.

పంచాయతీలే నేడుగా రేడియోలు కొనుక్కొనే పద్ధతిని ప్రవేశపెట్టి, అందుకు ప్రభుత్వంవారు ఉత్తర్వులు ఇస్తేనే ప్రవేశపెట్టవలసినదిగా కోరుతున్నారు.

విజయవాడలో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సుల అవసరత

ప్రదేశ్ కాంగ్రెస్ అర్గనైజింగ్ సెక్రటరీ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ, జులై 5— విజయవాడలోని ఏ. ఆర్. ఆర్. సి. ఏ. ఆర్. ప్రభుత్వ కళాశాలలో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులు ప్రారంభించడానికి సత్వర చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖాధికారులను కోరుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి (విద్యార్థుల విభాగం) ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ పాలడుగు వెంకట్రావు ఒక ప్రకటన చేశారు. విజయవాడ ప్రాముఖ్యాన్ని పరిగణనలోకి తీసుకొని ఈ విషయాన్ని పరిశీలించవలసినదిగా అయన విజ్ఞప్తి చేశారు.

విజయవాడలో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులు ప్రారంభించవలసిన అవసరాన్ని అయన ప్రస్తావించి, వీటివి ఏర్పాటుచేయడానికి సత్వరచర్యలు తీసుకునేటట్లు ప్రభుత్వం పై వత్తిడి తీసుకుని రావలసిందని విజయవాడ విద్యార్థి నాయకులను పురస్కరించుకుని శ్రీ వెంకట్రావు కోరారు.

ఇదివరకే 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలో ప్రశ్నపత్రాలు వెల్లడి అయినట్లు వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపించి నేరస్తులను శిక్షించాలని, ఇకముందు ఇలాంటి పరిస్థితి ఏర్పడకుండా గట్టిచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

పాలకొల్లు.కు రెండవ నీటి రిజర్వాయరు

మంత్రి చెంచురామానాయుడుచే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పాలకొల్లు, జులై 5— మొన్న పశ్చిమ గోదావరిజిల్లా పాలకొల్లువాటర్ వర్క్సు అవరణం మంచినీటి సరఫరాఅభివృద్ధి పథకం కింద మంజూరుచేసిన రెండవ రిజర్వాయర్ నిర్మాణానికి రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి శ్రీ నంబూరు చెంచురామానాయుడు శంకుస్థాపనచేశారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీ చెంచురామానాయుడుకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ దాసరి పెదమాళ్ళకు వైస్ చైర్మన్ శ్రీ తరిమెరక రామ నరసింహులు సన్మాన పత్రాలను సమర్పించారు.

మునిసిపల్ కమిషనరు శ్రీ ఏ. సుబ్బారావు విడిపికను సమర్పించారు.

చినకాకానిలో హత్య

నిందితుని అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంగళగిరి, జులై 5— మంగళగిరికి ఎదురు దూరాన వున్న చినకాకాని గ్రామంలో కిడపని నెం 28 వ చేనేన గుర్రం వెంకయ్య అనే 45 సంవత్సరాలవ్యక్తి తలకు బలమైన గాయం తగిలిన పలితంగా మృతిచెందాడు

మృతుడు గుర్రం రాములు ఇద్దరు పొరుగు ఇండ్లలో నివసించేవారని, వారిద్దరు దగ్గర ఇండువులని, ఉభయుల మధ్య మాటలతో ఘర్షణ జరిగినదని వెంకయ్య ఎదురుపుండిని రాములు ఇంటి ఎదురుగా వుండగా ఈ వివాదం ప్రారంభమైనదని, రాములు ఆగ్రహంతో వెంకయ్య తలపై రోకలితో కొట్టగా అతను తీవ్రంగా గాయపడి అక్కడే మృతిచెందినట్లు చెప్పుకొంటున్నారు. మంగళగిరి పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎ. వి. రామమూర్తి ఈ సంఘటన జరిగిన 302 సెక్షన్‌కింద కేసు పెట్టారు. కేసు ప్రదేశానికి వెళ్ళి పంచాయతీ జరిపి శవాన్ని గురించి విచారణ జరుగుతున్నది.

అగ్ని ప్రమాదంలో 40 ఇళ్ళు దగ్ధం

నారాయణరావుపేటలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, జులై 5— మొన్న తెల్లవారుజామున ఇక్కడికి 30 కిలోమీటర్ల దూరాన వున్న నారాయణరావుపేటలో సంభవించిన అగ్ని ప్రమాదంలో 40 ఇళ్ళు దగ్ధమయాయి. అగ్ని ప్రమాదంలో ధాన్యంబిల్లులు, సిగిడు, ఆభరణాలు, వ్యవసాయ పరికరాలు తగులబడి పోయినవి. లక్ష రూపాయలకు పైగా విలువ చేసే ఆస్తి నష్టమైన వుండొచ్చని అంచనా చేశారు. కొత్తగూడెం అగ్నిమాపకదళం ఉద్యోగులు అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశానికి వెళ్ళి మంటలను చల్లార్చారు. కొత్తగూడెం రెవిన్యూ అధికారులు అగ్నిప్రమాద బాధితులకు అవసరమైన సహాయం అందచేశారు. ప్రమాదంలో ప్రాణహాని వాటిల్లినట్టు వార్తలు అందలేదు.

ఆకివీడులో శ్రీ కలిదిండి వెంకట్రామరాజు సంతాపదినం

ఆకివీడు, జులై 5— స్థానిక ప్రముఖులు శ్రీ కలిదిండి వెంకట్రామరాజు మొన్న గుండెపోటుతో తమ 38 వ ఏట కాలధర్మం చెందారు. అయనకు కుమారుడు, ముగురు కుమార్తెలు వున్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సంతాప సభకు పశ్చిమ గోదావరి డిస్టిక్ట్ బోర్డు అధ్యక్షులు పెనుమర్తి రామారావు అధ్యక్షత వహించారు. శ్రీ కె. ధర్మారావు, శ్రీ జాస్తి సుబ్బారావు, శ్రీ పువ్వాడి శేషయ్య మొదలయినవారు శ్రీ వెంకట్రామరాజు గుణగణాల గురించి మాట్లాడారు.

పరిపాలనాధికారి (పోలీసు) కిట్టాయి మూవరిం ప్రెసిడెంటు శ్రీ ఆర్. సి. జి. రామారావు పాల్గొన్నారు. మంగళగిరి పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎ. వి. రామమూర్తి ఈ సంఘటన జరిగిన 302 సెక్షన్‌కింద కేసు పెట్టారు. కేసు ప్రదేశానికి వెళ్ళి పంచాయతీ జరిపి శవాన్ని గురించి విచారణ జరుగుతున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

గవర్నమెంటు కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్, నెల్లూరు

1970—71 సంవత్సరం వీనింగ్ క్రాఫ్టు ఇన్‌స్ట్రక్టర్ల ట్రైనింగు కోర్సులలో దరఖాస్తులు తగిన అభ్యర్థులనుండి కోరబడుతున్నది. పై కోర్సులలో ఒక సంవత్సరము శిక్షణ ఇవ్వబడ్డ [illegible] తప్పనిసరి పాండిత్యంలేక ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షగాని లేక తదితరమైన ఎక్కువసమానమైన పరీక్షలు ప్యాసు అయినవారికి మాత్రమే ఈ కోర్సులో అర్హత గలదు. [illegible] ప్రతివిద్యార్థికి నెల 1 కి రు. 18/- వంతున స్టైపండు ఇవ్వబడును.

దరఖాస్తులు చేయు అభ్యర్థుల వయస్సు 1-7-71 నాటికి 16 సం॥ల లోపుగానూ, 25 సం॥లకు మించియున్నూ వుండరాదు. గవర్నమెంటు రికగ్నైజ్డ్ పొందిన సెకండరీ పాఠశాలలలో 3 సం॥లు తక్కువ లేకుండా పర్యవేక్షణ చేసియున్న అభ్యర్థులయొక్క వయోపరిమితి 35 సం॥ల వరకు సడలింపబడును.

ప్రవేశము కొరకు అభ్యర్థులు దరఖాస్తు పారము మరియు ప్రాస్పెక్టస్ కొరకు ప్రిన్సిపాల్‌గారికి వ్రాతద్వారా చేసి తెప్పించుకొనవలెను. అటి దరఖాస్తులతోకూడా పొంతిరుపరామాగల రూ 0-20 లు సాంపు అంటించిన కవరు (పోస్టుగలది) ఒకటి జత పరచవలయును.

పూర్తిచేసిన దరఖాస్తులు అభ్యర్థులు నుండి ప్రిన్సిపాల్, గవర్నమెంటు కాలేజి అఫ్ ఎడ్యుకేషన్, నెల్లూరువారికి 25-7-71 లోగా, లేక అంతకంటే ముందుగా చేరవలెను. గడువు మించిన దరఖాస్తులు తిరస్కరింపబడును.

(సం) టి. ఆర్. దీనదయాళ్, ప్రిన్సిపాల్,
గవర్నమెంటు కాలేజి అఫ్ ఎడ్యుకేషన్,
నెల్లూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు నోటీసు

నెంబరు 3/71—72

ఏలువేసిన టెండర్లు రిజిష్టరు అయిన సివిల్ కంట్రాక్టర్ల క్లాసు 1 నుండి III వర్గమునుండి ఈ క్రింద ఉదహరించబడిన పనికి లమ్పసమ్ కాంట్రాక్టు పద్ధతిపై రహదార్లు మరియు భవనముల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఒంగోలు వారి కార్యాలయమునందు ది. 28—7—71 తేదీ మధ్యాహ్నము 4—00 గంటలవరకు తీసికొనబడును. మరియు అదే రోజున మధ్యాహ్నము 4—15 గం॥లకు టెండరు తెరువబడును.

క్ర. నెం.	పని పేరు	అమ్మకపు పన్నుతో సహా టెండరు షెడ్యూలు ఖరీదు	ప్రతిపాదన దరావతు సొమ్ము	పని పూర్తి చేయవలసిన కాలం
1.	ఒంగోలు-చినగంజాం రోడ్డు కిలోమీటరు 21 318 నుండి 25—7 42 వరకు (అనగాచినగంజాము డిపో దగ్గరనుండి రొంపేడు బ్రిడ్జి వరకు పైబడి 55/0 నుండి 55/6 వరకు) అభివృద్ధి చేయుటకు	రూ. 63/-	రూ. 8,750/-	6 నెలలు

టెండరు ఫారముల కొరకు దరఖాస్తులను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రహదార్లు మరియు భవనముల శాఖ ఒంగోలువారికి టెండరు షెడ్యూలు ఖరీదు "పి. డబ్ల్యు III అడరీ రెమిటెన్సు" ఎకౌంటుకు చెల్లించిన తరువాతనే జతపరిచి ది. 19-7-71 లోపున పంపవలెను.

టెండరుదారులు వారిపేరు సివిల్ కంట్రాక్టరుగా క్లాసు 1 నుండి III ఏ తరగతిలో పై నా రిజిష్టరు అయిన వకలు టెండరు ఫారముల దరఖాస్తులతో జతపర్చి పంపవలెను.

టెండరు ఫారముల దరఖాస్తులు ది. 19—7—71 అయిన గంటల తరువాత ముట్టినవి పరిగణింపబడవు.

పై సుదిహరించిన ప్రతిపాదన దరావతు సొమ్ము ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రహదార్లు మరియు భవనములు, ఒంగోలు వారి ఎకౌంటు, రెవిన్యూ డివిజన్లకు చెల్లించిన తరువాత టెండరుతో జతపరచవలెను.

టెండరు ఫారములు ది. 21-7-71 నుండి 24-7-71 అయిదు గంటలు వరకు ఇవ్వబడును. టెండరు ఫారములు పోస్టుద్వారా పంపబడవు.

జి. గోపాలకృష్ణయ్య శెట్టి,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
రహదార్లు మరియు భవనముల శాఖ, ఒంగోలు.

తారాడేపల్లి : కె. సి. వర్క్సు సిమెంటు రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్సు యూనియన్ వార్షికోత్సవం ఇటీవల జరిగినది. నూతన సంవత్సరానికి శ్రీ క్రింది వారిని ఎన్నుకొన్నారు. అధ్యక్షులు: శ్రీ గుఱాల గంగాధర రెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీ పి. సోమసుందర రావు ప్రధానకార్యదర్శి: శ్రీ రంగనాయకులు, సహాయకార్యదర్శి: శ్రీ పి. ముకుందరావు. కోశాధికారి: శ్రీ ఎస్. కె. ఎస్. ప్రకాశరావు.

ఆకాశవాణి

బుధవారం జులై-7

విజయవాడ

ఉ॥ 6-10 భక్తి సంగీతం, 7-15 అల్లం కోటేశ్వరరావు: గోటువాద్యం. 7-45 హిందీ పాఠం, మ॥ 11-45

రిటైరు కాబోవు ఉపాధ్యాయులకు

శుభవార్త

ప్రత్యేకముగా High Court శ్రీ గుండి లక్ష్మీనారాయణ, తెనాలి సర్వీసులో వున్న వారికొరకు ది. 28-6-71న రిట్టుపేసి Stay సంపాదించి యున్నారు. అంతకుముందు రిలీవు అయిన టీచర్సు రిట్టును Admit చేయించియున్నారు. ఇప్పుడు పెన్షనుదక్కేగా Retire కాబోవు టీచర్సుకు టీచర్సు మేనేజర్లు, ప్రైవేటు స్కూళ్ళలో పనిచేయు టీచర్సుకు రిటైర్ అయినవారికొరకు 2 రిట్లు త్వరలో వేయనున్నారు. గాన ఉపాధ్యాయులు అవకాశమును వినియోగించుకోండి.

వివరములకు:
గుండి లక్ష్మీనారాయణ,
బి.ఎ; బి ఎల్; అసిస్టెంటు,
ముత్తిరెడ్డివారి వీధి,
స్వరాజ్య టాకీసువద్ద, తెనాలి.

ఇట్లు,
బి. నారాయణమూర్తి,
తెనాలి.

మరణం

నా సహధర్మచారిణి అయిన యెనిగళ్ళ కనకమ్మ 2-7-71న పరమపదించినది. పవిత్ర రోజున మా స్వగృహములో కర్మ చేయబడు నని ఇందుమూలముగ బంధుమిత్రులకు తెలియపర్చుచున్నాను.

ఇట్లు,
యెనిగళ్ళ వీరభద్రయ్య,
యలమర్రు,
తేది 5-7-71.

"ఆంధ్రజ్యోతి"
సచిత్ర వారపత్రిక చదవండి

క్రీడాభిరామం

ఇండియా 2 వికెట్ల నష్టానికి 32 పరుగులు

కెంట్ జట్టు 394 వద్ద డిక్లేర్

కెంట్ జట్టుకు భారతజట్టుకు మధ్య ఇక్కడ జరుగుతున్న క్రికెట్ పోటీలో నిన్న ఆట ముగిసేసరికి ఇండియా 2 వికెట్ల నష్టానికి 32 పరుగులు చేసింది.

కెంట్‌జట్టు ఎనిమిది వికెట్ల నష్టానికి 394 పరుగులు 359 నిమిషాలలో చేసింది.

నేడు జరిగే ఆటలో ఇండియా పాలో అన్ తప్పించుకొనడానికి విశ్వనాథ్, పద్మాకర్ బాగా ఆడవలసి వుంది.

గవాస్కర్, వెంకట్రాఘవన్ ఈ ఆటకు విశ్రాంతి తీసుకొంటున్నందువల్ల అబ్బాస్ పటేల్, సోల్కార్, అమీర్‌లాల్ ఓపెనర్లుగా రాకుండా చూడగలరన్న ఆశ వుంది.

ఫుట్‌బాల్ పోటీలో ఆర్మీ జట్టు విజయం

బెంగుళూరు, జూలై 5— నిన్న ఇక్కడ ఆర్మీ వర్క్‌షాపుకు, ఎలక్ట్రికల్స్ జట్టుకు మధ్య జరిగిన తూర్పు బెంగాల్ కరణ్‌జీత్ సంస్మరణార్థం సెమీఫైనల్స్ మొదటి లెగ్ పోటీలో ఆర్మీ వర్క్‌షాపు జట్టు 2-1 గోల్సు తేడాతో విజయం సాధించింది.

ఆగా ఖాన్ హాకీ పోటీలు

దేవాలా జట్టుపై బొంబాయి గెలుపు

పూనా, జూలై 5— ఇక్కడ జరుగుతున్న ఆగాఖాన్ హాకీ పోటీలో బొంబాయి ఇంజనీరింగ్ జట్టు దేవాలాలి జట్టును ఓడించింది.

ఆట ప్రథమార్థంలో ఒకే ఒక గోలుతో బొంబాయి జట్టు విజయం సాధించింది.

మద్రాసు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎం భక్తవత్సలం జూలై 7న్నాళ్ల తేదీన మాట్లాడుతూ, సద్యఃప్రయోజనాన్ని రద్దుచేసే ప్రతిపాదనను వ్యతిరేకించిన ప్రజాభిప్రాయాన్ని నమోదు చేయడానికి మహిళా సంఘాలు కృషిచేయాలని ఉద్బోధించినట్లు మద్రాసు వార్తలు.

కలర్ సినిమాల ఉత్పత్తికి ఊటీ ఫ్యాక్టరీ నిర్ణయం

శ్రీ శ్రీనివాసన్ హర్షం

మద్రాసు, జూలై 5— దక్షిణభారత సినిమా వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ ఎ. ఎల్. శ్రీనివాసన్ నిన్న మాట్లాడుతూ, ఉపకమండలంలో కేంద్ర ప్రభుత్వ యాజమాన్యానగల హిందుస్థాన్ ఫోటో ఫిల్మ్సు ఫ్యాక్టరీలో కోడాక్ కంపెనీ సహకారంతో కలరు సినిమాలను తయారు చేయడానికి ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడానికి తుదిరూపు మిర్యాలగూడెంలో హర్షాన్ని ప్రకటించారు.

మండలి 32 వ వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ, విదేశీమారక ద్రవ్యాన్నిచ్చి నిమిత్తం లేకుండా అన్ని భాషలలో నిర్మించే చిత్రాలకు కలర్ సినిమాలను తయారు చేయగలరన్న ఆశాభావాన్ని శ్రీ శ్రీనివాసన్ వ్యక్తంచేశారు.

ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడానికి అత్యధిక సంఖ్యలతో కూడిన తయారీలను తీసుకొనాలని వాణిజ్యవేత్తలకు శ్రీ శ్రీనివాసన్ విజ్ఞప్తి చేశారు.

వ్యయం నియంత్రణకు అవసరమైన చర్యలను అమలుపరచడానికి చేసిన కృషిలో మండలి కృతకృత్యురాలు కాలేకపోయినదన్న విషయాన్ని ఆయన అంగీకరించారు. ఏమైనా త్యాగం లేకుండా సత్వరమే పురోభివృద్ధికి అవసరమైన క్రమశిక్షణ పెంపొందించాలని ఆయన సరిపడగలరన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

శ్రీ శ్రీనివాసన్ ఎనిమిదవ వ్యవస్థాపక మండలి అధ్యక్షుడుగా తిరిగి ఎన్నికైనారు.

పాత కాంగ్రెసుపై కేరళ ఎం. ఎల్. ఏ. అచంచల విశ్వాసం

కన్నూరు, జూలై 5— కేరళ అసెంబ్లీలో పాత కాంగ్రెసు సభ్యులు శ్రీ ఎన్. కె. కుమారన్ నిన్న మాట్లాడుతూ, కొత్తగా ఏర్పాటైన కాంగ్రెసు సోషలిస్టు పార్టీతో తనకు ఎటి సంబంధం లేదని తెలియజేశారు.

కాను సుపరిచితుడైన కాంగ్రెసు యోధులలో ఒకడైన అని కొందరు తిరుగుబాటు దారులైన కాంగ్రెసు వాదులు వదంతులు సృష్టించినప్పటికీ కాను పార్టీపట్ల పూర్తి విశ్వాసుడనై మెలగ గలనని శ్రీ కుమారన్ స్పష్టం చేశారు.

ఖమ్మంజిల్లాలో దుక్క ఇనుము ఫ్యాక్టరీ స్థాపనకు పనరులు

ఇతోధికంగా వున్నట్టు కలెక్టర్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) ఖమ్మం, జూలై 5— ఖమ్మంజిల్లాలో దుక్క ఇనుము ఫ్యాక్టరీ ఏర్పాటుకు జరుగుతున్న సన్నాహాల పట్ల ప్రజలు అత్యంత ఆసక్తిని, ఉత్సాహాన్ని చూపుతున్నారని, ఫ్యాక్టరీ ఏర్పాటు కృషి జయప్రదంగా కొనసాగడానికి అవిఅన్ని విధాల తోడ్పడుతాయని గనులయజమానులు తదితర ప్రముఖులు హామీ యిచ్చినట్టు జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. పార్థసారథి ఇక్కడ విలేకరులకు తెలియచేశారు

ఈ దుక్క ఇనుము ఫ్యాక్టరీలో గనుల ప్రాంతాల పరిసర ప్రదేశాలలో నివసిస్తున్న పెక్కుమంది ప్రజలకు, ముఖ్యంగా గిరిజనులకు ఉద్యోగ సౌకర్యాలు కలుగుతుందని ఆయన చెప్పారు. జిల్లాలో త్వరలో ఫ్యాక్టరీ ఏర్పాటుచేయడానికి జరిగే కృషికితోడ్పడవలసిందని జిల్లాపరిషత్తు, జిల్లాలోని ఆయా పంచాయతీ సమితుల అధ్యక్షులను, వాటి అధికారులను, గనుల యజమానులను కోరడం జరిగిందని జిల్లాకలెక్టర్ చెప్పారు.

తాను జిల్లాలోని మొదటి ఇనుము ద్వారాకే ప్రదేశాలను, మనుషులను లభించే ప్రాంతాలను సందర్శించినట్లు ఆయన తెలిపారు.

ఇల్లెందు తాలూకా బయ్యారం గ్రామానికి ఉత్తర దిశగా మూడు మైళ్ళ దూరంలో వున్న గిట్టపల్లి ప్రదేశం చుట్టుప్రక్కల మొదటి ఇనుము గనులు కోట్లాదిగా వున్నాయని వాటిలో రెండు గనులు కొంతమేర వున్నాయని, అక్కడ మొదటి ఇనుము నిల్వలు సమృద్ధిగా వున్నట్టు తోస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

వీటిలో 45 శాతంనుంచి 65 శాతంవరకు పెర్సెంటు వుంటుందని, తిరువరం, మోట్ల తిమ్మాపురం, సేరంద ప్రాంతాలలో ఇనుప గనులు చాలా వున్నాయని అన్నారు.

బయ్యారం కనుమలు (కొండ పడవలు) వాడుపడికిగా బ్యాసింగి వున్నాయని, ఈ కనుమలలో సుమారు 110 లక్షల టన్నుల మొదటి ఇనుము లభించే అవకాశం వున్నట్టు కలెక్టర్ శ్రీ పార్థసారథి తెలిపారు. పాఖాల్ ప్రాంతంలో సున్నపురాయి గనులు వున్నాయని, ఇల్లెందు పాయకు ఉత్తరాన మూడుమైళ్ళదూరం ఈ గనులు వున్నాయని ఆయన చెప్పారు. కారేపల్లి ప్రాంతంలో కూడా సున్నపురాయి గనులు వున్నట్టు పేర్కొన్నారు. కొత్తగూడెంలో ఏర్పాటయ్యే దుక్కఇనుము ఫ్యాక్టరీకోసం వెయ్యి ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించినట్టు జిల్లా కలెక్టరు తెలియజేశారు.

ఫ్యాక్టరీ అవసరాలకు 4.5 మెగావాట్ల విద్యుత్తు లైను వెంటనే సరఫరాచేయడానికి ఏర్పాట్లు జరుగుతాయి. తద్వారా 65 మెగావాట్ల మేరకు విద్యుత్తు సరఫరాచేయడం జరుగుతుందని, కొత్తగూడెం పట్టణ పేట నుంచి విద్యుత్ సరఫరా అవుతుందని, కిన్నెరసానిరిజర్వాయర్‌నుంచి నీటిని సరఫరా చేస్తారని జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. పార్థసారథి వివరించారు.

దుక్క ఇనుము ఫ్యాక్టరీ నిర్మాణానికి కమ్యూనికేషన్ సౌకర్యాలు (రోడ్డు మొదలైనవి) కల్పించడానికి కొన్ని ఎత్తివేతలు చేయడం జరిగింది. వాటి అమలుజరిపితే ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల ఏర్పడే ప్రయోజనాలను విరాటంకంగా రవాణా చేయడానికి వీలు కలుగుతుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

కొత్తగూడెంలో దుక్క ఇనుము ఫ్యాక్టరీని నిర్మించడానికి అందుబాటులోవున్న అవకాశాలను, వనరులను పరిశీలించడానికి దక్షిణ రాష్ట్రాల సమితి ఎకరాల అభివృద్ధి నిధానానికి చెందిన ఎక్షీలక బృందం సభ్యులు ఈ నెల ఆదు, ఏడు తేదీలలో కొత్తగూడెం సందర్శిస్తున్నట్టు ఖమ్మం కలెక్టరీ చెప్పారు.

వారు దుక్క ఇనుము ఫ్యాక్టరీకి అనువైన స్థలాన్ని, ఫ్యాక్టరీకి కావలసిన ముడి పదార్థాలు దొరికే ప్రదేశాలను ఎంపికచేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఖమ్మం జిల్లాలో ముడి ఇనుము తొగ్గు, నున్నపురాయి నిల్వలు అధిక సంఖ్యలో వున్నట్టు పేర్కొన్నారు.

ఖమ్మం జిల్లా దుక్క ఇనుము ఫ్యాక్టరీ నిర్మాణానికి 2.35 కోట్ల రూపాయలు అవుతుందని ఆయన అన్నారు

హైదరాబాదు, జూలై 5— రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల విద్యార్థుల సమస్యలపై ఈ నెల మూడవ వారంలో జరపనున్న వెనుకబడిన తరగతుల విద్యార్థుల ప్రతినిధులు ఇటీవల జరిగిన సమావేశం నిర్ణయించింది. సమావేశానికి శ్రీ జి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు

వెనుకబడిన తరగతుల విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను వివరిస్తూ ఒక మెమొరాండం రాష్ట్ర ముఖ్యమంత్రికి సమర్పించడానికి సమావేశం నిర్ణయించింది.

మీ మోటరును సమర్థమైన సంరక్షణకొరకు
కిర్లోస్కర్-ఏషియా స్టార్టరు



● పొదనైనది ● మన్నికైనది
● మన్నికైనది
ఈ క్రింది రకాల స్టార్టర్లు లభ్యము
డైరెక్ట్-ఆన్-లైన్ స్టార్టరు
10 హార్స్.పి. వరకు.
ఆటోమేటిక్/మాన్యువల్ అటోట్రాన్స్ ఫార్మర్ స్టార్టర్లు
విద్యుత్ స్టార్టర్లు స్టార్టరు
20 హార్స్.పి. వరకు.
ఆయిల్ ఇమ్మర్షన్ స్టార్టర్లు
ప్రారంభ 50 హార్స్.పి. వరకు.
ఆయిల్ ఇమ్మర్షన్ స్టార్ట్-రన్ స్టార్టర్లు
ప్రారంభ 70 హార్స్.పి. వరకు. ఎలక్ట్రిక్ స్టార్టర్లు
ఏషియాస్టార్ స్టార్టరు 70 హార్స్.పి.
పైన పేర్కొనబడిన మా స్టార్టరు
మోటారు, పంప్ ప్రాసెస్ కుదుర్చుకోండి.

ఉత్పత్తిదారులు: కిర్లోస్కర్-ఏషియా లి., బెంగుళూరు 24
పంపిణీదారులు: కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్,
ఉద్యోగ భవన్, రంగ్ రోడ్, పూనా-2

డిపో మరియు డ్రాంచి ఆఫీసు:
కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, 338,
రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు—3

డీలర్లు: హైదరాబాద్ జిల్లాలు: ఆంధ్రప్రదేశ్ కంపెనీ, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ • అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కంపెనీ, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ • మెదక్ జిల్లాలు: ఉప్పల్ కళ్లేరం, వల్లభాయిపటేల్‌రోడ్, మెదక్ బజార్ అండ్ బ్రదర్స్, మెయిన్‌రోడ్, జహీరాబాద్ • బజార్ అండ్ బ్రదర్స్, మెయిన్‌రోడ్, నారాయణ్‌ఖేడ్ • కాంసి ఇంజనీరింగ్ కం., మెయిన్‌బజార్‌లోని ఎడుట, సంగారెడ్డి • మంచిర్యాల కం., సంగారెడ్డి • ఆదిలాబాద్ జిల్లాలు: రమేష్ ఎలక్ట్రికల్ అండ్ ఆటోస్టోర్స్, బోథ్ • రైస్‌మిల్ ఎలక్ట్రికల్స్, బస్టాండ్ వద్ద, నిర్మల్ • సి. రామచంద్రారెడ్డి అండ్ కం., గాంధీరోడ్, ఆదిలాబాద్ • యం. యం. బేగ్ పరిస్కర్‌కాలనీ, నిర్మల్ • కాగజ్‌నగర్ ఆటో సర్వీసు, నిజాంపూర్ కాగజ్‌నగర్ • వాగన్ ఎలక్ట్రికల్స్, సిరాల్ • నిజామాబాద్ జిల్లాలు: శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కంపెనీ, కామారెడ్డి • ప్రగతి ఎలక్ట్రికల్స్, స్టేషన్‌రోడ్, నిజామాబాద్ • శ్రీ బాలాజీ రైస్ మిల్స్, బిన్నవాడ • నిజామాబాద్ అగ్రికల్చరల్ ఎంప్రెస్, జెనిరోడ్, నిజామాబాద్ • రాజేశ్వర్ ఎంప్రెస్, మెయిన్ రోడ్, బోధన్ • ఖమ్మం జిల్లాలు: రావూస్ ఎంప్రెస్, భద్రాచలం రోడ్ (ఆర్.ఎస్.) కొత్తగూడెం • శ్రీ రాఘవేంద్ర ఎలక్ట్రికల్స్, గాంధీచౌక్ ఖమ్మం • శ్రీ సీతారామ ఆటో ఎంప్రెస్, కల్యాణమండపం రోడ్, భద్రాచలం • తెలంగాణా ప్రోడక్ట్స్, ఖమ్మం • కరీంనగర్ జిల్లాలు: రాగిరింగుల్ కం., ఉస్మాన్‌గంజ్, కరీంనగర్ • ముల్కనూర్ కోఆపరేటివ్ రూరల్ బ్యాంకు లిమిటెడ్, ముల్కనూరు • వరంగల్లు జిల్లాలు: శ్రీ కనకమహాదేవ ఇంజనీరింగ్ కం., ఖమ్మంఎక్రాస్ వారాయణ్‌రోడ్, వరంగల్లు • శ్రీనివాస ఇంజనీరింగ్ కం., వర్తకపేట • శ్రీనివాస ఇంజనీరింగ్ కం., స్టేషన్ రోడ్, మహబూబాబాద్ • తెలంగాణా ప్రోడక్ట్స్, ఖమ్మంప్రకాశ్ వారాయణ్‌రోడ్, వరంగల్ • నల్గొండ జిల్లాలు: ప్రభాస్ ఎలక్ట్రికల్ వర్క్స్, మెయిన్ రోడ్, నకిరేకల్ • రమేష్ ఎలక్ట్రికల్ స్టోర్స్, భువనగిరి • వాగాచ్చన ప్రోడక్ట్స్, ఎస్టాండ్, నల్గొండ • రామా ఇంజనీరింగ్ కం., మర్రిగూడెం, దేవరకొండ తాలూకా • కిరణ్ మోటార్ వెంటర్, మెయిన్ రోడ్, సూర్యాపేట • శ్రీ వెంకటేశ్వర ప్రొడక్ట్స్ పేడ పిక్కల అండ్ ఆయిల్ మిల్స్, మెయిన్‌రోడ్, సూర్యాపేట • మహబూబ్‌నగర్ జిల్లాలు: శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కం., స్టేషన్ రోడ్ షాద్‌నగర్ • హైదరాబాద్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ప్రై. లిమిటెడ్, న్యూ ఎక్సటెండ్ రోడ్, మహబూబ్‌నగర్ • శ్రీనివాస ఎలెక్ట్రికల్స్, న్యూ బజార్, జడ్చర్ల • శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రికల్ స్టోర్స్, గద్వాల • రవి ఇంజనీరింగ్ కం., స్టేషన్‌రోడ్, షాద్‌నగర్

ఎలక్ట్రికల్ ఇంటర్‌సెక్షన్ పోర్టు అవార్డు చిత్రం నెట్టుమీద
దిరోజ్ లోన్ రిహార్సల్ చేస్తున్న దృశ్యం

'నేను రోజూ ప్రొద్దున్నే షెర్రమ్ ఫలహారము చేస్తాను!'

అంటే 'ఇనుము' అని మీరు తెలుస్తూనే ఉంది. ఆపెకు రాగి, పొటాషియం, మేంగనీస్ మరియు అమోనియా కూడ అవసరాలు. నిజానికి, ఆపెకు రోజూ ప్రొద్దున్నే 8 ఖనిజములు మరియు 11 విటమిన్లు అవసరాలు. అవన్నీ ఒకే ఒక విమ్‌గ్రాన్ టాబ్లెట్‌లో ఉంటాయి.

మంచి ఆరోగ్యము, శక్తి మరియు తగిన పెరుగుదలకు అవసరమైన అన్ని విటమిన్లు మరియు ఖనిజములను విమ్‌గ్రాన్ యిస్తుంది. ఉదాహరణకు, ఇనుము, రాగి మరియు అమోనియా ఒంటికి రక్తము పట్టులో సహకరించి, ఓపికను ఎక్కువ చేస్తాయి. విమ్‌గ్రాన్‌లోగల యితర విటమిన్లు మరియు ఖనిజములు పళ్లను మరియు ఎముకలను అభివృద్ధిగా ఉంచుటలో, దేహమంతటా రోగనిరోధక శక్తిని యిచ్చుటలో, రుచిని పెంచుటలో మరియు ఆకలిని వృద్ధిచేయుటలో ఉపయోగపడతాయి.

విమ్‌గ్రాన్
మల్టీపుల్ విటమిన్ మినరల్ టాబ్లెట్
ఇష్టపడు
నుండిని ఆహారము
ఒక విమ్‌గ్రాన్ మల్టీపుల్ రోజంతా శక్తి సంకేతమై ఉంచుతుంది
SQUIBB SARABHAI CHEMICALS
Shilpi HPMA 8/71 Tel

బలములు, ఫ్లూను గూర్చిన ముఖ్య విషయాలు వాటిని ఎదుర్కొను విధములు

"అనాసిన్ ఎంతో సహాయంగ ఉంటుంది" అంటున్నారు నర్స్ ఏంజెలా ఫెర్నాండెస్

పొగతెమ్మెర: జలుబులు, ఫ్లూ తన్న మనిషినుండి గాలిలో కొనిపోవుటకు వీలైన ఏటి (వైరస్) తుంపరులవల్ల జలుబులు, ఫ్లూ వస్తాయి. మామూలుగా ఈ వైరసులను ఎదిరించు శక్తి మీ శరీరమునకు ఉన్నది. అయితే, అతి ప్రయాస, లేక పోషణ లోపము వలన మీ శరీరము బలహీనమయినట్లు, రోగమును అడ్డుకొనే దాని శక్తి తగిపోతుంది

అతకాలు: తల బరువు, వంపొన్ని, కారెడు ముక్కు జలుబుకు ప్రథమ చిహ్నాలు. సుమారు 18 నుండి 72 గంటలు లోపున ముక్కులోనుండి పిక్కవి, పసుపురంగు స్రవణము ఆరంభమవుతుంది.

తెమడిపోయుట, లేక పడుతుంది సాధారణంగా ఫ్లూ వస్తుందని హెచ్చరిక అయి అతకాలు. వీటి తరువాత అలసట, బలహీనత, ఒడలంతా నొప్పులు, ఆకలి లేమి, మాంద్యము తలనొప్పి, రగలు. పొడి దగ్గు, లేక గొంతుకనొప్పికూడ ఉండవచ్చును.

కోలుకొనుట: సాధారణంగా, కి లేక కి రోజులలో మీరు కోలుకొంటారు. కొన్ని సమయాలలో, కోలుకొనుటకు ఇంక ఎక్కువ కాలం పట్టుతుంది.

చికిత్సలు: వెంటనే నివారించక పోతే, ఫ్లూ న్యుమోనియా, శ్వాస మార్గపు పై భాగములలో, చెవులలో, ఊపిరితిత్తులలో రోగ సంక్రమణకు దారి తీస్తుంది. ఫ్లూ వచ్చినా, మమ్మరమైన జలుబు చేసినా మీ డాక్టరు దగ్గరకు వెళ్ళండి. మాపు (ఇన్ఫ్లూయెంజా) లేదు: తగు శ్రద్ధ తీసుకొనని యెడల, జబ్బు మళ్ళీ మమ్మరించే అవకాశము ఉన్నది. తరువాతి కాలములలో తీవ్రంగా ఉంటాయి.

మీరు ఏమి చేయవలెను:
1. మీ ఇంటిలో ఎవరికైనా మమ్మరమైన జలుబు, ఫ్లూ ఉంటే, ఆతడు కనీసం ఒంటి విశ్రాంతి తీసుకొనవలెను.
2. గదులను గాలి తెలవగా ఉంచండి.
3. రోజుకు కనీసం రెండు తడవలు ఆంటిసెప్టిక్ ద్రవములో లేక, ఉప్పు నీళ్ళతో గొంతు కడుగుట ఉపయోగకరమగు.
4. పొంగవెట్టిన నీళ్ళనే త్రాగండి. వేరే పానీయములు కూడా. ముఖ్యంగా నారింజ లేక నిమ్మ రసము, ఎక్కువగా త్రాగండి. పుష్టికర ఆహారములను తినండి. ప్రయాస పడవద్దు. వీలైనే, ఆరామంగా విశ్రాంతి తీసుకోండి.

అనాసిన్ మీకు సహాయం చేయగలదు:

అనాసిన్ జలుబులు, ఫ్లూయొక్క నొప్పులను నివారించి, అసౌకర్యతను తగ్గిస్తుంది. అనాసిన్ శక్తిగలది—ప్రపంచమంతటా డాక్టర్లు విసారను చేయు నొప్పి నివారిణి అనాసిన్‌లో ఎక్కువగా ఉన్నది. అనాసిన్ నమ్మకమైనది—గార్డరు ఇచ్చే మంచి మందులలో అది వంతులితము చేయబడిన సమ్మిశ్రమము. జలుబు, ఫ్లూయొక్క మొదటి హెచ్చరిక లక్షణాలు కనబడగానే, అనాసిన్ కొంచెం నీళ్ళతో రోజుకు నాలుగు సార్లు తీసుకోండి.

శక్తిగల, నమ్మకమైన
అనాసిన్
భారతదేశంలో ఎక్కువగా అమ్ముడుపోయే నొప్పి-నివారిణి
తయారుగా కనిపిస్తుంది
Regd. User of TM: Geoffrey Manners & Co., Ltd.

తూర్పు గోదావరి జిల్లా పరిషత్తు, కాకినాడ

టెండరు నోటీసు

ది. 1-8-1971 నుండి 31-7-72 వరకు కాకినాడ టౌన్ పోస్టు ఆఫీసు పరిధిలో నుండి, జిల్లాపరిషత్తు నిర్వహించి మరియు కాకినాడ నగరపాలకసంస్థలోని జిల్లాపరిషత్తు నిర్వహించి నుండి జిల్లాలోని ఎంపాయితీ సమితులకు "టీ" మధ్యాహ్న భోజన పదార్థములు రవాణాచేయుటకు లారీ ట్రాన్స్‌పోర్టు కంపెనీలు, మరియు కంట్రాక్టర్లనుండి సీలుచేసిన టెండర్లు 15-7-71 వ తేదీ సాయంత్రము 4 గంటలలోపు క్రింద సంతకముదారునికి చేరునట్లు కోరబడినవి.

టెండరు ఫారములు, నిబంధనలు, షరతులు పొందుటకు తగిన స్టాంపుతో అంటించిన స్వంత అభ్యర్థనగల కవరులు జతపర్చి, జిల్లా పరిషత్తు కార్యాలయగారికి వ్రాసి ది. 1-7-71 నుండి పొందవచ్చును.

కాకినాడ-4,
ది. 25-6-1971

(సం) వై. సాంబశివరావు
కార్యదర్శి స్థానే
తూర్పుగోదావరి జిల్లా పరిషత్తు.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd Vijayawada-2,
Editor : Narla Venkateswara Rao